ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

సెప్టెంబర్ 24, 2006

Entered

డబ్బూ బంగారం

రండీ, తీస్కెళ్లండి...

హ్యాపీ బర్త్‌డే

(24.9.2006 నుంచి 30.9.2006వరకు)

పి. మహీధర్‌బాబు
3సం॥, సెప్టెంబర్-24
సుశీల-బాలకృష్ణ
వెంకటేశ్వరపురం-నెల్లూరు

భీష్మబ్రాహ్మణి
5సం॥, సెప్టెంబర్-25
కల్పన-బాలకృష్ణ
నాగర్‌కర్నూలు-మ॥నగర్

ఎన్. అనూష
1సం॥, సెప్టెంబర్-27
లక్ష్మమ్మ-రామస్వామి
మాధవానిపల్లి-మ॥నగర్

ఎం.యు.అవాజ్ బాషా
3సం॥, సెప్టెంబర్-25
మగ్బుల్‌బాషా-ఆయిషబాను
కుమ్మరికుంట-కడప

సిహెచ్. సాయి సౌమ్య
5సం॥,సెప్టెంబర్-29
సావిత్రి-శ్రీను
డోలపేట-శ్రీకాకుళం

ప్రజ్ఞశ్రీ-మైథిలి శ్రీ
సెప్టెంబర్-26
రేణుక-శ్రీనివాసరావు
ఎర్రుపాలెం-ఖమ్మం

బి. క్రాంతి సాగర్
4సం॥, సెప్టెంబర్-30
విజయ-దయాసాగర్
వరంగల్

పి. ప్రవల్లిక
3సం॥, సెప్టెంబర్-24
కమల రాణి-నర్సింలు
కోహీర్-మెదక్

ఎన్. ప్రశాంత్‌కుమార్
2సం॥, సెప్టెంబర్-2004
శ్రీవాణి-శ్రీనివాస్
భీమవరం-ప॥గో॥

జెన్ని-బన్ని
1సం॥, సెప్టెంబర్-29
సుజాత-గోపాలకృష్ణ
వీరంకిలాకు-కృష్ణా

ఎ. హేమంత్‌రెడ్డి
6సం॥, సెప్టెంబర్-2000
శ్రీలక్ష్మి-అనంతరెడ్డి
వనస్థలిపురం-హైదరాబాద్

తన్మయి
5సం॥, సెప్టెంబర్-2001
రజని-ప్రవీణ్‌కుమార్
మౌలాలి-హైదరాబాద్

ఆర్. సాహితి
3సం॥, సెప్టెంబర్-2003
స్వప్న-దత్తాత్రి
విద్యాసాగర్-ఆదిలాబాద్

ఎం. చంద్రవదన్
4సం॥, సెప్టెంబర్-2002
భవానీశంకరి-పవన్‌కుమార్
బుచ్చిరెడ్డిపాలెం



అభివృద్ధికి తోడ్పడే కవిత్వం రావాలి

మన అతిథి గురించి...

పేరు	:	మంగారి రాజేందర్ (జింబో)
జననం	:	28 సెప్టెంబర్, 1956
తల్లిదండ్రులు	:	సత్తెమ్మ, సుబ్రహ్మణ్యం
జన్మస్థలం	:	వేములవాడ, కరీంనగర్ జిల్లా
చదువు	:	బిఎస్‌సి, ఎల్‌ఎల్‌ఎం, బిసిజె
వృత్తి	:	సీనియర్ సివిల్ జడ్జి
ప్రవృత్తి	:	సాహిత్యం, కవితలు, కథలు రాయడం
ఆశయం	:	'లా', తెలుగు సాహిత్యం రెండు కళ్ల లాంటివి. రచనల ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలోప్రజలకు చట్టంపై అవగాహన కల్పించడం. సమాజంలో పరిస్థితులకు అనుగుణంగా ప్రజలను చైతన్యం చేయడమే నా రచనల లక్ష్యం.
ప్రత్యేకత	:	తెలుగు భాషలో తొలి తీర్పు వెలువరించిన న్యాయమూర్తి. ఇటీవల ఇలా ఏడు కేసుల్లో తెలుగులోనే తీర్పుచెప్పారు.
రచనలు	:	వినియోగదారుల రక్షణ చట్టం, వీలునామా, మరణవాంగ్మూలం, లైంగిక వేధింపులు, హిందూ వివాహాలు.. విడాకులుచ కష్టడీ మరణాలు, వరకట్న నిషేధ చట్టం, జింబోకథలు, 'లా' ఒక్కింతయు లేని కథలు, వేములవాడ కథలు

సాహిత్యం కాలాతీతమైంది. జీవితంతో ముడిపడింది. జీవితాల్లోని మార్పులు సాహిత్యంపైనా కనిపిస్తాయి. దీన్ని ఎవరూ వేరు చేయలేరు. పుట్టిన దగ్గరినుండి సాహిత్యం ప్రారంభమై చనిపోయేవరకూ ఉంటుంది. మనిషిప్రతి కదలికలోనూ సాహిత్యం ఇమిడి ఉంది. జోలపాటతో ప్రారంభమైన సాహిత్యం కథతో ముగిస్తుంది. జానపదాలు, కథలు, వ్యాసాలు ఇవన్నీ సాహిత్యమే కదా.. అయితే కొలమానాలతోనే సమస్య. మంచితనం పెంపొందించి అభివృద్ధికితోడ్పడే కవిత్వం కావాలి. రావాలి. ప్రస్తుతం మానవ సంబంధాలు, పరాయీకరణకు సంబంధించి హృదయానికి హత్తుకునే సాహిత్యం వెలువడుతోంది. అలాంటివి ఇంకా రావాలి.

ఈ సంచికలో...

టపా	...	2
టర్నింగ్‌పాయింట్	...	4
సలహాలు	...	5
ఇంటి సంగతులు	...	6
క్యాంపస్ ఛాట్	...	10
సినిమా కబుర్లు	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
మనమూ మన నమ్మకాలు...		20

ఇంకా...

ఇలా వుందామా... 7

బాధ్యత

సీరియల్ 8

తెలుగుగడ్డ

కథ 18

ఇదో సర్కస్

టీ బ్రేక్	...	21
మనసా... తెలుసా	...	22
విజ్ఞాన వీచిక	...	23
కొత్త పుస్తకాలు	...	24

మంచిది కాదు

సెప్టెంబర్ 10వ తేదీ స్నేహ కవర్ స్టోరీ 'అమెరికా-ఆంధ్రులు' లో రెండు ప్రాంతాల మధ్య ఉన్న వైరుధ్యాలను చక్కగా విశ్లేషించారు. ఎంత అభివృద్ధి చెందిన దేశం అయినా ప్రతి చిన్న విషయానికి కాలిక్యులేటర్లు, కంప్యూటర్లపై ఆధారపడటం మంచిది కాదు. ఇక తెలుగుగడ్డ సీరియల్ ఆసక్తికరంగా వుంటోంది. అలాగే ప్రతి వారం సీనియర్ నటులు చెప్పే కబుర్లు ఎన్నెన్నో విషయాలను తెలియజేస్తున్నాయి.

మార్టూరు అజయ్‌కుమార్, రామచంద్రాపురం, గుంటూరు జిల్లా.

భ్రమలు

టీవీలో, పత్రికల్లో అనేక ఎక్స్ఛేంజ్ ఆఫర్లగురించి చూస్తుంటాం. వాటిమీద ఏమైనా భ్రమలుంటే, అందులోంచి బయటపడేలా చేసింది జానకీబాల రాసిన 'పాతబట్టలు' ఆర్టికల్. 'ఇలా వుందామా' శీర్షిక బాగుంది.

ఎన్. రాజేష్, తిరుపతి.

ఉపయోగకరం

విషాద సంఘటన

శీర్షిక ఆసక్తికరంగా ఉంది. నటనలో రాణించి విమర్శకుల ప్రశంసలు పొందిన ఘనత జమునగారిది. ఇలాంటి శీర్షికలు సామాన్యులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి దోహదపడతాయి. అందుకే ఇవి నిజంగా ఉపయోగకరమైన శీర్షికలు.

ఇ. నరేష్, మెదక్

అలాంటి చట్టాలు రావాలి..

ఈ వారం అట్టమీది కథ 'అమెరికా-ఆంధ్రులు' విశ్లేషణాత్మకంగా సోదాహరణలతో చక్కని అవగాహన కలిగింపజేసేలా సాగింది. 'టీ బ్రేక్' చక్కని కాలక్షేపంతో వినోదాన్ని పంచింది. విజ్ఞాన వీచిక ద్వారా మర మనుషుల యుగం ఎన్నాళ్ళంటూ సైన్స్ తాత్సారాన్నే నిలదీసినట్లుగా ఉంది. టర్నింగ్ పాయింట్ బావుంది. 'ఇలావుందామా'లో '108' నంబరును దుర్వినియోగపరిచే ప్రబుద్ధులను, అనవసరంగా ఫోన్లు చేసి బాంబు వుందంటూ బెదిరింపులకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించే చట్టాలు రావాల్సిన అవసరం ఉంది. 'సినిమా కబుర్లు' శీర్షిక ద్వారా ఎందరో ప్రముఖ సినీ నటులను కలుసుకోగలుగుతున్నాము.

మొసళ్ళ వేటగాడైన ఇర్విన్ మరణవార్త మమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేసింది.

- నేమాన సుభాష్ చంద్రబోస్, శ్రీకాకుళం.

అమ్మో

రోబోట్లను గురించిన ఎన్నెన్నో విషయాలను తెలియజేసింది ఈసారి 'విజ్ఞానవీచిక' శీర్షిక. మరమనుషుల అభివృద్ధి మానవుడికి వుండే పంచేంద్రియాల్లో ఎన్ని ఇంద్రియాలను వాటికి అమర్చగలిగారు అన్నదాన్ని బట్టి వుంటుందని చెప్తూ స్పర్శజ్ఞానం గల పరికరాలను మాత్రం ఇంతవరకూ వాటికి అమర్చలేకపోయారని చెప్పారు. అదీ వుంటే అమ్మో ఇంకేమైనా వుందా? మొత్తానికి శాస్త్రసంబంధమైన విషయాలైనా చక్కగా ఆసక్తికరంగా రాస్తున్నందుకు అభినందనలు.

సి. సౌదామిని, హైదరాబాద్.

అలరిస్తోంది

స్నేహ మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా క్యాంపస్‌ఛాట్ బాగా అలరిస్తోంది. మా స్నేహితులమంతా కలిసి ఈ శీర్షికను చదువుతున్నాం. రుచిలోని వంటకాలు బాగుంటున్నాయి. జోక్స్ మమ్మల్ని నవ్వులలో ముంచెత్తుతున్నాయి.

కమల, ఖమ్మం.

విలువలు

ఈ వారం అతిథిలో జయసింహాగారు చెప్పినవి ప్రస్తుత సమాజంలో యువత స్థితిగతులకు అద్దం పట్టినట్లుగా ఉంది. నేటి యువత ఎవరో వస్తారని, మనకు సహకరిస్తారని ఎదురు చూడడం మినహా తమ వంతు ఎలాంటి కృషి చేయడం లేదు. దీన్ని మానుకొని సరైన మానవ విలువలతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని చెప్పారు.

నరసింహ, మహబూబ్‌నగర్.

దర్పణాలు

'ఇంటి సంగతులు' శీర్షిక చాలా ఆసక్తికరంగా వుంది. 'తెలుగు గడ్డ' సీరియల్ ఆసక్తికరంగానూ, ఉత్కంఠభరితంగా సాగుతోంది. కార్టూన్లు సామాజికాంశాలకు దర్పణాలుగా ఉన్నాయి.

రమ్య, గుంటూరు .

అతిథి

ఈ వారం అతిథి బాగుంది. నైతిక విలువలపై చక్కటి వివరణ ఇచ్చారు. మనం కూడా ఒకసారి మన సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకొని పాటించాలి. ఇవి మన దేశానికి, వ్యక్తిత్వానికి పునాదులు

శ్రీనివాస్, మహబూబ్‌నగర్.

రూ.510/-ల ఇంగ్లీష్ కోర్సు రూ.150/-కే

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో



మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	డివిజన్-2	డివిజన్-3	రూ.
రూ.130/-	రూ.170/-	రూ.210/-	510/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన అంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు త్రాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

రూ. 150/-కే

ఇవన్నీ!



ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!...

నేను ఒకసారి రైలులో ప్రయాణిస్తున్నాను. నా ప్రక్క సీటులోని వ్యక్తి స్టూడెంట్స్ ఇంగ్లీష్ ఇన్స్టిట్యూట్ వారి పుస్తకాలు చదువుతున్నాడు. నేనూ టైంపాస్ కొరకు ఒక బుక్ తీసుకొని చదివాను. అంతే! నాకు ఆశ్చర్యంవేసింది. "ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా..." అనిపించింది. నేనూ పుస్తకాలు తెప్పించుకుని చదివి ప్రస్తుతం నేను చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నాను.

- కె.కమలాకరరావు, విజయవాడ.

ఇదొక డిఫరెంట్ కోర్స్!

డిగ్రీవరకు చదివిన నేను ఇంగ్లీష్‌లో మాట్లాడలేకపోయేవాడిని, నా మిత్రుని వద్ద ఈకోర్స్ బుక్స్ చూశాను. ఇంగ్లీష్ ఫ్లూయెన్సీకి కరక్ట్‌గా ఉపయోగపడే బుక్స్ యివి. 'ఇదొక డిఫరెంట్ కోర్స్' అని నాకు అనిపించింది.

- వి.కె. రాజు, రాజమండ్రి.

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది.

- కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు.

- వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు. ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను.

- జె.శ్రీనివాసులు, తిరుపతి.

STUDENTS' ENGLISH INSTITUTE

3840

POST BAG NO.8569, New No. 203, Habibullah Road, (Near: KodambakkamRly. Stn;) T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు కేవలం రూ.150/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

Name: ....

Address: ....

....

....

....

.... Pincode

టర్నింగ్ పాయింట్

లేఖాగుమ్మడి

ఆ క్షణమే నిర్ణయించుకుంది

కిరణ్‌బేడీ పేరు చెప్పగానే పోలీస్ ఆఫీసరంటే ఇలా వుండాలి అన్పిస్తుంది. మరి ఆవిడా అందరిలాంటిదే అయినా ఆ ప్రత్యేకత ఎలా సంతరించుకుంది?

చిన్నతనంలో అంటే ఆమెకు సుమారు పన్నెండేళ్ళ వయసు... వాళ్ళ ఎదురింట్లో ఒక వాచ్‌మన్ కుటుంబం నివసించేది. అతడు రోజూ భార్యను నానారకాలుగా హింసించేవాడు. అతడి భార్య విలపిస్తూండేది. అదంతా చూసి చిన్నారి కిరణ్ హృదయం తట్టుకోలేక విలవిల్లాడేది. పదేపదే అలా జరగడంతో కిరణ్ "ఎందుకమ్మా అతడలా కొడతాడు?" అనడిగింది తల్లిని. "వాడు మగవాడు, పైగా పోషిస్తున్నాడు కదా, అందుకే కొడతాడు" అని బదులిచ్చింది తల్లి. "ఎందుకని, ఆమె కూడా ఏదైనా పని చేసుకుని బ్రతకచ్చు కదా" అంది. "ఏం చేస్తుంది, ఆమేం చదువుకోలేదు"

వాళ్ళిద్దరిమధ్యా జరిగిన సంభాషణ ఇంతవరకే. కానీ అది కిరణ్‌బేడీని చాలా ఆలోచింపచేసింది. చదువుకోకపోతే ఉద్యోగం వుండదు. తమది తాము సంపాదించుకోలేకపోతే చులకన అవుతారన్నమాట. ఆ మాటలా వుంచి అతను మాత్రం ఏం చదువుకున్నాడు? కానీ మగవాడు కనుక ఆధిపత్యం చెలాయిస్తాడా? ఆడవాళ్ళకు స్వాతంత్ర్యం లేదా? అంటే తనకూ అలాంటి పరిస్థితి సంభవించే అవకాశం వుందా? వీల్లేదు. నేను పూర్తి స్వతంత్రురాలిని కావాలి. అంటే మగవాళ్ళలా ధీమాగా జీవించగలగాలి' అని ఆ క్షణమే నిర్ణయించుకుంది.

అంతే కిరణ్ పట్టుదలగా చదివి, 1968లో అమృత్‌సర్ మహిళా కళాశాలనుంచి డిగ్రీ పట్టా పుచ్చుకున్నారు. 1970లో పీజీ పూర్తిచేసి ఖాల్సా కాలేజీలో లెక్చరర్‌గా చేరారు. కానీ అందులో కొనసాగక ఐపిఎస్ చేసి 1972లో దేశంలో తొలి మహిళా పోలీస్ ఆఫీసరయ్యారు.

1993లో ఆసియాలోనే పెద్దదైన తిహార్ జైలుకు ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా నియమితులై ఖైదీల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ప్రయత్నించారు. ఆర్నెల్లలో జైలును ఆశ్రమంగా మారుస్తానని సవాల్‌చేసి వారికి చదువు, యోగా, మెడిటేషన్ నేర్పించడమేగాక కవిసమ్మేళనాలు, నాటకాలు, ఆటల పోటీల్లాంటివెన్నో నిర్వహించారు. కిరణ్‌బేడీ చేసిన ఆ అపూర్వ సేవలకుగాను 1994లో రామన్ మెగసెసే అవార్డు అందుకున్నారు.

2003 జనవరిలో కిరణ్‌బేడీ యునైటెడ్ నేషన్స్ సివిలియన్ పోలీస్ అడ్వయిజర్‌గా ఎన్నికయ్యారు. దేశంలో తొలి, ప్రపంచవ్యాప్తంగా తొలి మహిళ కావడం నిజంగా గర్వించదగ్గ విషయం.

'ఆడవాళ్ళు దేన్నయినా సమర్థవంతంగా నిర్వహించగలరు. వాళ్ళు పనులను పద్ధతిగా చేయగలరు, చేయించగలరు. స్త్రీలు కేవలం బుద్ధితోనే కాదు హృదయంతో కూడా చేస్తారు గనుక పనిలో కళాత్మకత కనిపిస్తుంది. తిండి, బట్టలాంటి కనీసావసరాలు తీరని మహిళలు వాటిగురించి తప్ప మరేం ఆలోచించలేరు. కానీ కాస్త వెసులుబాటు వున్నవాళ్ళయినా బాగా చదువుకుని ఉన్నత స్థానాల్లోకి వెళ్ళేందుకు ప్రయత్నించాలి. ప్రతి మనిషిలో ఏదో ఒక ప్రతిభ వుంటుంది. అదేమిటో మనం గుర్తించగలగాలి. మనకున్న ఆశలూ, ఆశయాలకు సరైన వాతావరణం లేక అవి లోలోపలి పొరల్లో అణగారి వుండొచ్చు. వాటికి మనమే ఊపిరిపోయాలి. కోరిక వుండీ చేయలేకపోతున్నారంటే అందుకుతగ్గట్లు ప్రయత్నించడంలేదనే అర్థం. మనసుంటే మార్గం వుంటుందని గుర్తించాలి. పుడుతూనే ఎవరూ గొప్పవారుగా పుట్టరు. కృషి, పట్టుదల వుంటే అనుకున్న స్థాయి చేరుకోగలరు' అంటారు కిరణ్‌బేడీ.

కిరణ్‌బేడీ నాటికి, ఇప్పటికీ చాలా తేడా వచ్చింది. అప్పుడు ఆవిడే తొలి మహిళాపోలీసు కనుక పోటీలేదు. ఎక్కడికెళ్ళినా ఏకైక మహిళ. తక్కినవారంతా పురుషులే. అంతమాత్రాన 'అమ్మో, నేను ఒంటరిని' అని ఆవిడెన్నడూ అధైర్యపడలేదు. ఆకాశమంతా నాదేననే ధీమాతోవుండేవారు. 'ఇప్పుడు మీకు పోటీ వుంది. దానికి తగ్గట్లు సౌకర్యాలూ, అవకాశాలూ పెరిగాయి. వాటిని అందిపుచ్చుకోండి. సామాజిక సమస్యలు, మంచి పుస్తకాలగురించి చర్చించండి. వ్యక్తిగత సమస్యలేమైనా వుంటే వివిధరంగాల్లో నిపుణులైన కౌన్సిలర్ల సహాయం తీసుకోండి' అంటారావిడ.

కిరణ్‌బేడీ ఏ శాఖలోనైనా తనదైన ప్రత్యేకతతో పని మొదలుపెట్టగానే బదిలీ చేసేస్తుంటారు. అయినా ఆవిడ నిరుత్సాహపడరు. న్యాయంకోసం పోరాడటమే ఆమె అలవాటు. అసూయపడేవాళ్ళతో జాగ్రత్తగా వుండాలేగాని అధైర్యపడకూడదని, సామర్థ్యంతో వారికి జవాబు చెప్పాలంటారు. అనుకున్న పనిని నిర్దుష్టంగా చేసుకుపోవడమే కాదు తన భావాలకు అక్షరరూపం ఇవ్వడమూ తెలిసిన కిరణ్‌బేడీ అనేక రచనలు చేశారు. 'గవర్నమెంట్ @ నెట్', 'యాజ్ ఐ సీ', 'ఇట్స్ ఆల్వేస్ పాజిబుల్', 'వాట్ వెంట్ రాంగ్' మొదలైన పుస్తకాలు ఆవిడ కలంనుంచి జాలువారాయి.

జోగీజోగీ

"కాఫీ తాగుదాం రమ్మని పిలిచి, అంతటితో ఆగక అవీఇవీ ఆర్డరిచ్చి తినేసి, బిల్లు తడిసి మోపెడయ్యాక తీరా ఆ డబ్బు నన్నివ్వమంటున్నావా? నా జేబులో ఒక్క రూపాయి లేకపోయినా నువ్వు పిలిచావని వచ్చాను తెల్సా?" అన్నాడు అచ్చారావ్.

"రమ్మని పిలిచినవాడే బిల్లు చెల్లించాలనే రూలెక్కడుందోయ్?! అయినా నువ్వు ముందుగానే 'నా దగ్గర డబ్బుల్లే'వని చెప్పకుండా ఎగబడి ఎందుకొచ్చావ్? అన్నట్లు నేనెప్పుడైనా బిల్లివ్వడం నీ ఎరికలో వుందటోయ్?" అన్నాడు వామనరావ్.

- శ్రీ కృష్ణ వరప్రసాద్

పాఠకులకు మనవి

మీకు లేదా మీవాళ్ళకు
న్యాయ సంబంధమైన
ఇబ్బందులేమైనా తలెత్తాయా? ఏం
చేయాలో పాలుపోక
సతమతమవుతున్నారా? అయితే వెంటనే
ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి.
న్యాయవాది
శ్రీ జి.ఎల్.నరసింహారావు
తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.
మా చిరునామా:
ప్రజాశక్తి ఆదివారం అనుబంధం,
ఫ్లాట్ నెంబర్: 1,
అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

కేసు వేయడం వలన ప్రయోజనం ఉంటుందా?

లాయర్ గారూ, ప్రస్తుతం నా వయసు 22 సంవత్సరాలు. డిగ్రీ పూర్తి చేశాను. నా 3వయేట అమ్మ చనిపోయింది. మా నాన్న రైల్వేలో గ్యాంగ్‌మన్‌గా పర్మనెంట్ ఉద్యోగం చేస్తున్నాడు. మా అమ్మ చనిపోయిన తరువాత నేను మా అమ్మమ్మ గారింట్లో పెరిగాను. నాన్న వేరే పెళ్ళి చేసుకున్నాడు. నా గురించి పట్టించుకోవడం లేదు. అతనికి మళ్ళీ ఒక కొడుకు, కూతురు ఉన్నారు. ప్రస్తుతం నేను ఏమీ లేనివాడిగా ఉన్నాను. 10 రూపాయలు కూడా లేవు. నా సర్టిఫికెట్స్ అన్నిటిమీదా మా నాన్న పేరే ఉంది. నేను అతనిమీద కేసు వేయడం వలన ప్రయోజనం ఉంటుందా? ఉంటే ఏ విధంగా కేసు నమోదు చేయాలి? ప్రత్యేకంగా రైల్వే పోలీసులకు కంప్లైంట్ చేయాలా? తెలుపగలరు.

శ్రీనివాస్, వరంగల్

మీరు మైనర్... అంటే 18 సంవత్సరాలు పూర్తి కానట్లయితే మెయింటెనెన్స్ కోసం కేసు వేసి డబ్బు పొందవచ్చు. కాని మీరు మేజర్ కావున మీ తండ్రిగారి జీతం నుండి చట్టపరంగా ఎటువంటి డబ్బులు పొందలేరు. కాని అతడి పేరిట ఏమైనా తాతల నాటి స్థిరాస్తులు లాంటివి ఉంటే దాంట్లో మీ వాటా పొందవచ్చును. అతడి స్వార్జితమయితే అసలు పొందలేరు. రైల్వే పోలీసులకు, మీ మెయింటెనెన్స్‌కు అసలు సంబంధం లేదు. వారు ఈ విషయాన్ని పరిశీలించజాలరు.

ఆ భూమిపై హక్కు ఉంటుందా?

మా తాతగారి స్వార్జితమైన మూడెకరాలు మా తండ్రి పేరున ఉంది. ఆ భూమిపై మా తండ్రి మూడు సంవత్సరాల క్రితం 2 లక్షల రూపాయలు అప్పు చేశాడు. అప్పు తీర్చనందుకుగాను అప్పిచ్చిన వ్యక్తి ఆ భూమిలో మామిడితోటను నరికించి కలప మొత్తం అమ్ముకుని ఒక సంవత్సరం ఆ భూమిని తన ఆక్రమణలో ఉంచుకున్నాడు. ప్రస్తుతం మా తండ్రి సాగుచేస్తున్నాడు. నాకు కట్నం ఏమీ ఇవ్వకుండానే ఇటీవల వివాహం చేసినారు. కాబట్టి మా అన్నయ్యకు గాని, నాకు గానీ ఆ భూమిపై హక్కు ఉంటుందా? మేం మైనర్లుగా ఉన్నప్పుడు మాకు సంబంధం లేకుండా అప్పు చేశాడు. కాబట్టి చట్టపరంగా ఆ భూమి మాకు దక్కాలంటే మార్గమేమిటి? సలహా ఇవ్వగలరు.

కె. సుందరి, రమణ, రౌతులపూడి, తూర్పుగోదావరి జిల్లా.

జి.ఎల్.నరసింహారావు
హైకోర్టు న్యాయవాది

మీరు, మీ అన్నయ్య మైనర్లుగా ఉన్నప్పుడు చేసిన సదరు అప్పుకు మీ నాన్నగారే కాకుండా మీకు కూడా బాధ్యత ఉంటుంది. ప్రస్తుతం అప్పు తీరింది కనుక ఆ భూమి మీ తండ్రి అధీనంలో ఉన్న, తాతల నాటి ఆస్తి కావున మీ అన్నయ్యకు, మీకు దాంట్లో వాటా ఉంటుంది.

మావా-అల్లుళ్ళు

ఆ మాంగారు మహా నిర్మొహమాటస్తుడు. "అదేంటల్లుడూ! పండక్కి రమ్మని పిలవకుండానే వూడిపడ్డావే?" అనడిగేశాడు ఇంకూగొంకూ లేకుండా.

"ఎలాగూ రమ్మనకుండా మీరూరుకోరని మాంగారూ!" అన్నాడా పాతల్లుడు.

"ఈ పండక్కి రావద్దల్లుడూ అని ఫోన్లో నేను నిక్కచ్చిగా చెబితే ఏం జేసేవాడివోయ్?" అన్నాడు మావ.

"ఎందుకలా అన్నారో తెల్చుకుందామని వెంటనే వచ్చి వాలేవాణ్ణి. ఇలాంటి వాదనలకు ఫోన్‌బిల్లు పెంచడం నాకు బొత్తిగా నచ్చదు తెలుసా?" బదులిచ్చాడు అల్లుడు.

ఛ్ఛ...

పరమేశ్: ఛ్ఛ... నేను ఏ రికార్డ్ సృష్టిద్దామని ఆలోచన చేసినా అవన్నీ ఇప్పటికే గిన్నెస్‌బుక్‌లోకి ఎక్కేసి వున్నాయ్... ఏం చేసేదోయ్?!

మహేష్: నా బాధ విను. నాకైతే రికార్డులు బద్దలుకొట్టేయాలని మహా తహతహగా వుంది. కానీ తర్వాతెప్పుడో నన్ను మించినోడు రాకుండా వుండడే! నా రికార్డుల్ని బద్దలుకొట్టేస్తాడే... అని వూరుకుంటున్నా.

శ్రీ కృష్ణ వరప్రసాద్

ఇంటి సంగతులు

ఇంద్రగంటి

పలాయనం వద్దు

రఘురాంనుండి ఫోన్ అందుకున్న నిర్మల ఆశ్చర్యపోయింది. తన స్నేహితురాలు పద్మ భర్త అతను. ఎప్పుడైనా వాళ్ళింటికి వెళ్ళినప్పుడు ఎంతో గౌరవంగా, అభిమానంగా పలకరిస్తాడు. మర్యాద చేస్తాడు. అంతేగానీ ఇలా తనకు నేరుగా ఆఫీసుకు ఫోన్ చేయడం ఎప్పుడూ జరగలేదు. "మీరొక్కసారి ఆఫీసయ్యాక మా యింటికి రండి" అని ఫోన్ పెట్టేయబోతుంటే "సరే" అంది నిర్మల.

నిర్మల వెళ్ళేసరికి పద్మమంచం మీద పడుకుని ఉంది. స్నేహితురాలిని చూస్తూనే లేచి 'రావే రా...' అంది. అయిదు నిముషాల్లో రఘురాం ఫోన్ చేసిన విషయం పద్మకి తెలీదని అర్థం చేసుకుంది.

"ఏమిటీ పడుకున్నావ్, ఒంట్లో బాగాలేదా"

"ఎందుకో నిన్నంతా జ్వరం, తలనొప్పి.. మనసేం బాగాలేదు" అంది పద్మ.

"జ్వరందేముందిలే పోతుంది గానీ మనసు సంగతి చెప్పు" అంది నిర్మల.

"ముందు కాఫీ కలపనీ, అసలే ఆఫీసు నుంచి వచ్చావు" అని లేవబోయిన మిత్రురాల్ని ఆపి "నే కలుపుతాను, నువ్వేసుకోవాల్సిన మందేమైనా ఉందా?" అంది.

"ఆ... నిజానికి ఎప్పుడో వేసుకోవాలి" అంటూ దిండు కింద పెట్టుకున్న మాత్ర తీసింది పద్మ.

నిర్మల వెళ్ళి కాఫీ కలిపింది. ఇద్దరూ తాగారు. పద్మ బిళ్ళ మింగి, కాఫీతాగి మంచం మీదికొరిగింది.

"ఇప్పుడు చెప్పు..."

"మన శ్రీరాంకి ఇంజనీరింగ్ సీటు వచ్చింది తెలుసుగా"

"అవును ఎప్పుడెళుతున్నాడు?"

"నేను వద్దంటున్నా తండ్రీ కొడుకులు వినడం లేదు ఒకటే వాదన"

"ఎందుకు వద్దంటున్నావు?" నిర్మల ఆశ్చర్యంగా అడిగింది.

"వాడు వేరే వూరెళ్ళి హాస్టల్లో ఉండి చదవాలి.. అది నాకిష్టం లేదు" అంది పద్మ నీరసంగా.

"అదేంటి? వాడు ఎమ్సెట్ రాసినప్పుడు.. మంచి ర్యాంకు వచ్చినప్పుడు.. వాడనుకున్న సీటు వచ్చినప్పుడు.. ఎప్పుడో తెలుసుగా వాడు హాస్టల్లో ఉండి చదవాలని"

"..."

"తెలుసు. కానీ ఇప్పుడొద్దనిపిస్తోంది. పిల్లాడు సుఖంగా కళ్ళెదుట ఉంటే చాలనిపిస్తోంది" అంది నిస్పృహగా.

నిర్మలకి అసలేం అర్థం కాలేదు. నిన్నటి దాకా తన కొడుకు ఇంజనీరు కావాలని కలలుకని, దాని కోసం వాడితోబాటు తనూ కష్టపడి, వాణ్ణి చదివించి, అన్ని విషయాల్లోనూ సహకరించి, తీరా అన్నీ సవ్యంగా జరిగాక, అసలు తన కొడుకు వేరే ఊరు వెళ్ళడమే ఇష్టం లేదంటోందంటే ఏదో బలమైన కారణమే ఉంటుందనిపించింది నిర్మలకి. అందుకే సీరియస్గా ముఖంపెట్టి "సూటిగా అసలు సంగతి చెప్పు" అనడంతో పద్మ గొల్లుమని ఏడ్చేసింది. నిర్మల భయపడి పోయింది.

పద్మను బాగా సముదాయించింది. అప్పుడే వచ్చిన రఘురాం అంతా చూసి "ఇదండీ.. అందుకే మీరొచ్చి చెప్తారని అనుకున్నాను. "అంటే?" అని నిర్మల పద్మవైపు చూసింది.

"అవును నిర్మలా! నా కొడుకును ర్యాగింగ్ పేరుతో సీనియర్లు హింసిస్తే వాడా అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకుంటే.. అమ్మో నేను భరించలేను. వద్దు ఇక్కడ కాలేజీలో బిఎస్సీ, బి.కాం, బీయే ఏదో ఒకటి చదువుతాడు" అంది.

"నీకేమైనా పిచ్చా? ఎప్పుడూ అలా జరగదు. మన శ్రీరాంకి జాగ్రత్తలు చెప్దాం. తనెలా తెలివిగా ర్యాగింగ్ను ఎదుర్కోవాలో బాగా తర్ఫీదు ఇద్దాం. ఇప్పుడింత గొడవ జరిగింది గనుక వెంటనే ఏం భయం వుండదు. నువ్వేం పిచ్చి ఆలోచనలు పెట్టుకోకు. ఇలా అధైర్యపడితే శ్రీరాం ఏమైపోతాడు? అయోమయంలో పడి పోడూ?! వాడి భవిష్యత్తు పాడు చేయకు" అంది.

"లేదు నిర్మలా! నిన్నరాత్రి కూడా నాకదే కల.. వీడిని బట్టలూడదీసి.. నలుగురు మగ పిల్లలు మీద పడి హింసిస్తున్నట్లు.. ఒకటే పీడకలలు పదేపదే" అంది పద్మ.

"ఇదంతా మీడియా ప్రభావం. అవే దృశ్యాలు చూసి చూసి నీ మనసు చెదిరిపోయింది. నువ్వేం కంగారుపడకు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. కాలేజీ వాళ్ళు, పోలీసులు, మీడియా వాళ్ళూ కూడా తమ బాధ్యత తెలుసుకుంటున్నారు. నా మాట మీద నమ్మకం ఉంచు" అంది నిర్మల.

పదే పదే నచ్చ చెప్పి, ధైర్యం నూరిపోయడం వల్ల పద్మలొంగి వచ్చింది.

"క్యాంపస్ హాస్టల్లోనే ఎక్కువ భద్రత ఉంటుంది" అన్నాడు రఘురాం.

"నీ సెల్ఫోను దగ్గర పెట్టుకో – కానీ అది ఉన్నట్టుగా అందరికీ తెలియనీకు. ఏదైనా అనుమానం వచ్చినప్పుడు నీకు దగ్గరగా ఉన్న స్నేహితులకు ఫోన్ చెయ్యి. లేదా అమ్మానాన్నలకు, నాకు, మీ ప్రిన్స్పాల్గారికీ చెయ్యి. ఇంకా అవసరమైతే పోలీసుల సహాయం తీసుకోవచ్చు" అని సలహా చెప్పింది నిర్మల.

"ఆంటీ చెప్పింది కరక్ట్, అలా చెయ్యి. పద్మా! నువ్వు ధైర్యంగా అన్నీ సర్ది పెట్టు. ఏం భయం లేదు. జీవితాన్ని ఎదిరించి బతకడం నేర్పాలి. జీవితాన్ని చూసి భయపడి పారిపోవడం నేర్పకూడదు" అన్నాడు రఘురాం.

ఇలా వుందామా...

ఎన్నార్

బాధ్యత

సెప్టెంబర్ 26 బధిరుల దినోత్సవం.

బధిరులు అనగానే వేళ్ళను నానారకాలుగా గిరికీలు కొట్టిస్తూ మౌనంగా సంభాషించేవాళ్ళు గుర్తొస్తారు. లొడలొడా మాట్లాడేవాళ్ళను అట్టే భరించలేంగానీ అలాంటివాళ్ళను ఎంతసేపు చూసినా విసుగు రాదు. వాళ్ళ విన్యాసాలూ, ముఖకవళికలూ చూస్తోంటే భలే ముచ్చటేస్తుంది. కానీ వాళ్ళ జీవితాలు మాత్రం దయనీయంగా, విషాదభరితంగా వుంటాయి.

అంతా మామూలుగా వుండి, అన్ని అవయవాలూ తిన్నగా పనిచేస్తేనే జీవితాలు సాఫీగా, సక్రమంగా వుండటంలేదు. అలాంటిది వికలాంగుల సంగతి చెప్పాలా? మా పై ఫ్లోర్లో వుండే మాధవరావుకు సరిగా వినిపించదు. పాపం ఆయన్నందరూ 'చెవిటాయన' అని పిలుస్తుంటారు దాదాపు ఎదురుగానే. వింటే ఎక్కడ నొచ్చుకుంటారోనని బాధేస్తుంటుంది.

ఇక ఇళ్ళల్లో పెద్దవాళ్ళను చూస్తుంటాం. చాలామట్టుకు ఒక వయసు దాటగానే చెవుడొస్తుంది. అంతమాత్రాన అన్నీ తెలుసుకోవాలనే కుతూహలం అంతరించదు. అక్కడే చిక్కొచ్చిపడుతుంది. వయసులో వున్నవాళ్ళకు వాళ్ళతో అరిచి మాట్లాడాలంటే విసుగు. వీళ్ళు గానీ ఏదైనా రెట్టించి అడిగారో 'ఊరి పొలిమేరలకు వినిపించేలా అరవాలంటే నావల్ల కాదు... అయినా అన్నీ తెలుసుకోవాలనే ఆరాటం నీకెందుకు?' అనడం మనకు తెలిసిందే.

కాస్త వినికిడి శక్తి తగ్గితేనే పరిస్థితి అలా వుంటుందే. మరి పూర్తిగా వినిపించనివాళ్ళ సంగతేంటి? ఈ మాటే అడిగాను బధిరుల పాఠశాల్లో పనిచేస్తోన్న టీచర్ను. "అందరూ మీలాగా ఆలోచిస్తే బాగుణ్ణు" అని ఒక నిమిషం మౌనంగా వుండిపోయారు. నేను ఆవిడవంకే కన్నార్పకుండా చూస్తోంటే "అభంశుభం తెలీని ఈ చిన్నారులు చాలా నిరాదరణకు గురవుతున్నారు. ఇరుగుపొరుగువారే కాదు ఇంట్లో తోడపుట్టినవాళ్ళు, ఆఖరికి కన్నతండ్రి కూడా ఛీత్కరిస్తూనే వుంటారని, రోడ్లమీద చాలామంది నానారకాలుగా వెక్కిరిస్తున్నారని, ఏ షాపుకో వెళ్ళి ఏదైనా కొనాలన్నా, కొత్త ప్రాంతంలో దారి తెలీక ఏమైనా అడిగినా ఘోరంగా అవమానిస్తుంటారని ఏడుస్తూ చెప్తుంటే కడుపు రగిలిపోతుంది. పేగుబంధం కనుక కన్నతల్లి మాత్రమే ఆప్యాయంగా చూసుకునేది. 'ఇలాంటి బిడ్డని కంటావా?' అని కొడతాడట.. మూడో బెంచిలో చివర కూర్చున్న పిల్లవాడి తండ్రి. ఫ్లీజ్ వెంటనే చూడకండి.. వాళ్ళమీదే మాట్లాడుకుంటున్నామని అనుమానం వస్తే వాళ్ళు భరించలేరు..." అంటూ కొన్ని ఉదాహరణలతో సహా చెప్పిందావిడ. అవన్నీ వినేసరికి మనసు తరుక్కుపోయింది.

కడుపుతో వున్న తల్లులందరూ కూడా పండంటి బిడ్డ పుట్టాలనే కోరుకుంటారు. కానీ ఆహార వైఫల్యమో, మేనరికం లాంటి సమీప బంధువులతో పెళ్ళిళ్ళో, లేత వయసులో పెళ్ళిళ్ళో, మరేవో జన్యుపరమైన కారణాలవల్లో పుట్టే బిడ్డల్లో లోపాలు, అవకరాలు ఏర్పడ్డే అందుకు తల్లి మాత్రమే బాధ్యత వహించాలా? తండ్రి పాత్రేం లేనట్లు దానికీ వేలెత్తి చూపుతూ, తల్లీబిడ్డలను హింసిస్తే అదెంత రాక్షసం?! ఏదైనా లాజిక్కుంటే ఎంతైనా వాదించగలం. కానీ వితండవాదులను ఎవరు ఒప్పించగలరు?

నవనాగరీకులమని చెప్పుకునే మనమేనా ఇలా ప్రవర్తించేది?! అటు వినిపించక, ఇటు మాట్లాడలేక రెండు తీవ్ర వైకల్యాలతో బాధపడుతున్నవాళ్ళను మనకు చేతనైనంతలో ఆదుకునేందుకు, సానుభూతి చూపేందుకు ప్రయత్నించాల్సింది పోయి అవమానించడం, అపహాస్యం చేయడం ఎంత అన్యాయం?! కాస్తంత మానవత్వం ప్రదర్శించాల్సిన బాధ్యత మనకు లేదా? ❂



తొందరపాటు

భార్యలో అనుమానం తారాస్థాయికి చేరడంతో ఆవేళ వుండబట్టలేక "మీలో చాలా మార్పొచ్చింది. కనీసం నన్ను దగ్గరికైనా తీసుకోవడంలేదు" అనేసింది.

"థాంక్ గాడ్, నన్ను మాత్రమే అనుమానించావ్! దీనంతటికీ కారణం మోహినీనే అంటూ ఆమెని మాత్రం అనుమానించకు, నేను తట్టుకోలేను" అంటూ అసలు సంగతి బయటపెట్టేశాడు తొందరపాటు భర్త.

అర్థంచేసుకోరూ...

ఓ పెద్దమనిషి తనను చూసి కూడా చూడనట్లు వెళ్ళిపోతున్నవాడిని ఆపి నిలదీశాడు.

"ఏమోయ్! మొన్న నీకు సాయం చేసినపుడు ఏమన్నావ్? మిమ్మల్ని జీవితాంతం గుర్తుంచుకుంటా అని పదేపదే చెప్పి ప్రాణంతీశావ్‌గదా"

"అది గుర్తొచ్చే, నా వెధవ మొహం మీరు చూడ్డమెందుకనే తిప్పుకుని పోతున్నా. మీరర్థం చేసుకోకపోతే నేనేంజేసేది?"

శ్రీ కృష్ణ వరప్రసాద్

సీరియల్

గొల్లపూడి నారాయణరావు

జరిగిన కథ

తనను కలవడానికొచ్చిన సుందరం రూబేను రజాకార్లతో కలిసిపోయాడ'ని చెప్పినప్పుడు ప్రతాప్ సాలోచనగా చూసి ధైర్యం చెప్తూ "కొద్దిరోజుల్లో దళంతో కలిసి మన గ్రామానికొస్తాను, భయపడకు" అని చెప్పాడు.

(36వ భాగం)

"ధాన్యంపెట్టాలని తీయించారండి. కానీ గ్రామంలో వారందరూ ధాన్యాన్ని యూనియన్‌కు తోలి అక్కడే పాతళ్లు పెట్టారు. దాంతో మనధాన్యాన్ని కూడా అయ్యగారు యూనియన్‌కు తోలించారు. తీయించిన పాతళ్లు ఖాళీగానే మిగిలిపోయాయి" అని చెప్పాడు ఏసురత్నం.

ప్రతాప్ పరికించి చూస్తూ ముందుకు అడుగేశాడు. ఏసురత్నం పిలిచాడు. "చిన్నయ్యగారూ, ఈ గొడ్డలి తీసుకెళ్లి ఇంట్లో పెట్టండి. ఇప్పుడే చరిపించుకుని వచ్చాను" అన్నాడు.

ప్రతాప్ ఏసురత్నం అందించిన గొడ్డలి చేతిలోకి తీసుకుని దానివైపుకు పరీక్షగా చూస్తూ నవ్వాడు.

"నవ్వుతూన్నరు ఏంటి చిన్నయ్యగారూ?" అన్నాడు ఏసురత్నం.

"ఆయుధం చాలా బాగుందని చూస్తున్నాను. దీనిని రజాకార్ల మీద ప్రయోగిస్తే తిరుగులేకుండా పనిచేస్తుంది గదూ?" అన్నాడు ప్రతాప్ నవ్వుతూ.

దానికి ఏసురత్నం కూడా నవ్వాడు. ప్రతాప్ గొడ్డలి ఎత్తుకుని లోపలికెళ్లాడు. దానిని ఎక్కడ ఉంచవలసిందీ తెలీక అతడు పడుకునే గదిలోకి వెళ్లి మూలన నిలబెట్టాడు.

అప్పుడే కోదండరాంరెడ్డి బయటినుండి "ప్రతాప్" అని పిలుస్తూ వచ్చాడు.

"ఏమిటి మావయ్యా?" అంటూ ప్రతాప్ గదిలో నుండి బయటికి వచ్చాడు.

"నువ్వు ఇక్కడికి వచ్చిన విషయం వటేలుకు తెలిసి పోయింది. అతడు అప్పటికప్పుడే పొలాలకు అడ్డంపడి టౌనుకెళ్లి పోయాడట. ఆలోచిస్తే నువ్వు ఇక్కడ ఉండటం మంచిది కాదేమోననిపిస్తోంది" అన్నాడు కోదండరాంరెడ్డి.

"ఎట్లాగూ నేనీరాత్రికే వెళ్లిపోదామనుకుంటున్నాను మావయ్యా" అన్నాడు ప్రతాప్‌రెడ్డి.

"వెళ్లిపోవాల్సిందే నాయనా, వాళ్ల చేతుల్లో చిక్కావంటే తర్వాత ఏం జరుగుతుందో ఊహించలేను" అన్నాడు కోదండరాంరెడ్డి.

ప్రతాప్ తలూపాడు.

రాత్రి తొమ్మిది గంటల సమయం. అఖిలాండం గది తలుపులు చేరవేసి వచ్చి మంచంపై భర్త పక్కన కూర్చుంది. అతడామెను దగ్గరికి తీసుకుని "ఏమిటఖిలా అలా ఉన్నావు?" అనడిగాడు.

"భయమవుతోందండీ"

"ఎందుకూ?"

"నన్ను వదిలి వెళ్తున్నారు కదూ?"

"నువ్వూ నాతోపాటు వస్తానన్నావు గదూ?"

"నేను రావడం లేదు"

"ఎందుకని, ఉదయం వస్తానన్నావుగా?!"

"అమ్మానాన్నా వద్దంటున్నారు. దళంలో అందరూ మగవాళ్లే గదా? అంతమంది మగవాళ్లలో నువ్వు ఒక్కదానవు ఎలా ఉంటావని అంటున్నారండీ"

"దళంలో ఇప్పుడు ఆడవాళ్లు కూడా ఉంటున్నారు గదా"

"నిజమాండీ" ఆశ్చర్యంగా అడిగిందామె.

"నిజం అఖిలా. అప్పుడు మన గ్రామం రాలేదూ.. నిన్నూ, ఇంకా కొందరినీ మహిళా సంగంలో చేర్పించింది. ఆమె ఇప్పుడు సంగందళంలోనే ఉంటోంది"

"అయ్యో ఆ మాట నాతో చెప్పకపోతిరి. దళంలో ఆడవాళ్లు కూడా ఉన్నారని చెప్తే నాన్న ఏమనేవాడో"

"సరే ఈసారి వచ్చేసరికి మీ నాన్నను ఒప్పించి తయారుగా ఉండు. త్వరలోనే వస్తానఖిలా. అన్ని విధాలా పరిస్థితులు అనుకూలిస్తే దళంతో వచ్చి ఈ ప్రాంతంలోనే ఉంటాం" అన్నాడు.

ఆమె అతడి ముఖంలోకి చూస్తూ మౌనంగా ఉండిపోయింది.

దూరంగా సన్నని ఈల వినిపించింది. అతడు లేచి కూర్చున్నాడు. చేతి గడియారం చూసుకున్నాడు. "అఖిలా అప్పుడే పన్నెండు కావచ్చింది. బీరువా తాళం తీసి సంచి ఇటివ్వు" అన్నాడు.

"అప్పుడే వెళ్తారా?" అంది. అప్పటికప్పుడే ఆమె కంటినిండా నీరు నిండింది. భార్య ముఖంలోకి చూశాడు. "ఛీ ఏడుస్తున్నావా?" అని ఆమె కంటినీరు తుడిచాడు.

"భయమవుతోందండీ, నన్ను వదిలి వెళ్లకండీ, మీకు దండం పెడ్తానండీ" అందామె.



ఆమె దీనాలాపం విని అతడి గుండెలు కరిగిపోయినయ్. ఆమె వెన్నుపై చేయివేసి నిమురుతూ సముదాయించాడు. ధైర్య వచనాలు చెప్పాడు. ఆమెకు చక్కిలిగింతలు పెట్టాడు, నవ్వించాడు. చివరికి "అఖిలా, నన్ను నవ్వుతూ సాగనంపాలి సుమా" అన్నాడు.

ఆమె తెచ్చిపెట్టుకుని నవ్వి "వెళ్లిరండీ" అంది గద్గద స్వరంతో

అతడామెను గాఢంగా కౌగిలించుకుని ముద్దాడి "వస్తానఖిలా" అన్నాడు.

ఆమె బీరువా తెరిచి సంచి అందించింది.

అతడు ఆమె ముఖంలోకి చూస్తూ సంచి అందుకున్నాడు. గది తలుపులు తెరచి వెలుపలికి వచ్చేశాడు. అతడివెంట ఆమె సందు వరకు వచ్చింది.

"ఇక ఉండు అఖిలా, త్వరలోనే వస్తా" అన్న మాటలు వినిపించినయ్. మరుక్షణంలోనే అతడు గాఢాంధకారంలో అదృశ్యమైపోయాడు. ఆమె అక్కడే నిలబడి వెక్కి వెక్కి పడుతోంది.

"ఎందుకమ్మా ఏడుస్తున్నావు? మీ ఆయనకేం? మహారాజులా మళ్లీ తిరిగి వస్తాడు... లేమ్మా.. ఒట్టి పిచ్చి తల్లివి" అంటూ అప్పుడే లేచి వచ్చిన రంగనాయకమ్మ కూతుర్ని సముదాయించింది.

"అమ్మా" అంటూ కూతురు తల్లిని కౌగిలించుకుని బావురుమని ఏడ్చింది.

✿ ✿ ✿ ✿

వేగుచుక్క పొడవడానికి ఇంకా వ్యవధి ఉంది. గ్రామంలో వారందరూ గాఢమైన నిద్రలో ఉన్నారు. కుక్కలు కవ్వించి మొరుగుతున్నాయి. వరండాలో పడుకున్న కోదండరాంరెడ్డికి మెలకువ వచ్చింది. ఇంకో పక్కకు తిరిగి ముసుగుదన్ని పడుకున్నాడు.

ఇంకొంచెం సేపటిలోనే సన్నని ఈలలు, గుసగుసలు వినిపించాయి. తర్వాత మనుషుల అడుగుల చప్పుళ్లు వినిపించాయి. ముసుగు తొలగించి చూశాడు. మంచం చుట్టూరా యమభటుల మాదిరి సిపాయిలు తిరగడం కనిపించింది. అంతలోనే అతడిపై పది చేలైట్ల కాంతి పడింది. అతడి కళ్లు జిగేల్మన్నాయి.

"లేరా సువ్వర్" అన్న మిలట్రీ ఆఫీసరు మాటలు ఇంటినంతటినీ ప్రతిధ్వనింపజేశాయి.

కోదండరాంరెడ్డి కలవరపాటుతో లేచికూర్చున్నాడు. నెమ్మదిగా మోకాళ్లు పట్టుకుని నిల్చున్నాడు.

ఎత్తున్న మిలట్రీ ఆఫీసరు ముందుకు చొచ్చుకువచ్చాడు. అతడి కాలి బూట్లు గచ్చునేలపై టకటకలాడినయ్. కోదండరాంరెడ్డి ముఖంలోకి సూటిగా లైటు వెలిగిస్తూ "ప్రతాప్‌రెడ్డి ఎక్డా వున్నాడూ?" అనడిగాడు.

ముఖాన పడుతున్న లైటుకాంతికి కళ్లు మూస్తూ తెరుస్తూ తొట్రుపాటుతో కోదండరాంరెడ్డి జవాబేమీ ఇవ్వలేదు.

మరుక్షణంలోనే ఆఫీసరు చేయి బలంగా వచ్చి కోదండరాంరెడ్డి చెంపపై ఛళ్‌మని మోగింది. దెబ్బకు అతడి దవడ కదిలిపోయింది. దవడపై చేయి పెట్టుకుని అదిమిపట్టుకున్నాడు.

"చెప్పవేరా?" ఆఫీసరు గర్జించాడు.

"ఇంట్లోనే ఉన్నాడు" అన్నాడు కోదండరాంరెడ్డి.హీనస్వరంతో.

ఆ మాట వినడమే ఆలస్యం ఇంటి తలుపులపై నూరు బూటుకాళ్లి తన్నులు పడ్డాయి. లోపలి గడియ విరిగి తలుపులు తెరచుకున్నాయి. మిలట్రీ అంతా చేలైట్లు వెలిగించుకుంటూ ఇంట్లో ప్రవేశించారు. గోడ పక్కన తలుపు రెక్క మాటున రంగనాయకమ్మ, అఖిలాండం ఇద్దరూ వణకుతూ నిల్చున్నారు.

"ప్రతాప్‌రెడ్డి పకడో" అంటూ ఆఫీసరు అరుస్తున్నాడు. సిపాయిలు గదుల్లో పరుగులు పెడ్తూ సోదా చేస్తున్నారు. నాలుగు నిమిషాలు గడిచిపోయాయి.

సిపాయిలంతా మధ్యహాల్లో ఉన్న ఆఫీసరు వద్దకు వచ్చారు. "ప్రతాప్‌రెడ్డి నహీహై సాబ్" అని చెప్పారు.

ఆఫీసరు పటేలును పిలిపించాడు. పటేలు ఆఫీసరు కెదురుగా చేతులు కట్టుకుని నిల్చున్నాడు.

"హేమ్జీ, ఇక్డా ప్రతాప్‌రెడ్డి నహీహైనా?" అనడిగాడు ఆఫీసరు.

"నిన్న పగలల్లా ఇక్కడే ఉన్నాడని తెలిసింది సాబ్" అని చెప్పాడు పటేలు.

"అరె ఇక్డా ఉంటే మాదీ సిపాయిల్ కండ్లకు కనపడటయ్యా?"

"ఇందాక ఆ ముసలాడు కూడా ప్రతాప్‌రెడ్డి ఇంట్లోనే ఉన్నాడని చెప్పాడు గదా సాబ్"

ఆఫీసరు తలూపాడు. "ఠీక్‌హై చెప్పాడు. కానీ వాడు ఇప్పుడు ఎటూ పోయినడు?" అన్నాడు.

"పారిపోయాడేమో సాబ్" అన్నాడు పటేలు.

"అరె ఎట్లా పారిపోతడయా? రెండు వందల్ మంది సిపాయిల్ కవరప్‌చేసి ఉందరు" అన్నాడాఫీసరు.

పటేలుకూ అదే ఆలోచన వచ్చింది. ఇంతమంది సిపాయీల మధ్య నుండి తప్పించుకుని పోవడం అసంభవం అనుకున్నాడు. వెంటనే అతడికొక అనుమానం వచ్చింది. ఒకవేళ తనలా వేషం మార్చుకుని ఆడవాళ్ల సరసన నిలబడి ఉండవచ్చునని తలచాడు. అతడిలో అలాంటి ఆలోచన రాగానే గబగబా ఆడవాళ్ల సమీపానికి వచ్చాడు. చేలైట్లు ఇద్దరి ఆడవాళ్ల ముఖాల్లోకి వేసి పరీక్షగా చూస్తున్నాడు.

రంగనాయకమ్మ కలిగించుకుంది. ఆమె లోపల భయంతో వణికిపోతున్నప్పటికీ పైకి మాత్రం కరుకుగానే మాట్లాడింది. "ఏమిటయ్యా మహలావుగా ఒంగి చూస్తున్నావు?" అంది

"ఏమిటా? ముఖాలు చూస్తున్నాను" అన్నాడు పటేలు నవ్వుతూ.

"ఆడవాళ్ల ముఖాల్లో ఏముందీ చూడ్డానికి? పుట్టావుగా మగపుటక" అందామె తిరిగి.

పటేలు గుండెలు గతుక్కుమన్నయ్. 'ఒకవేళ వీళ్లగ్గానీ తను ఆడవేషం వేసుకుని సంగం వాళ్ల బారినుండి తప్పించుకున్నట్లు తెలిసిందేమో' అన్న ఆలోచన వచ్చింది. వెంటనే అతడిలో చిరుకోపం అంకురించింది. "అల్లుణ్ణి ఇంట్లో దాచిపెట్టింది చాలక మాటలు మహాజోరుగా రానిస్తున్నావూ?" అన్నాడు.

అప్పటికి అఖిలాండం బాగా ధైర్యాన్ని పుంజుకుంది. పటేలు వైపుకు చురచురలాడుతూ చూసింది. "అల్లుడు ఆడాళ్ల ముఖాల్లో ఉన్నాడని చూస్తున్నావా?" అంది తీక్షణంగా.

పటేలు మారుమాట్లాడక తలొంచాడు. అది చూసి అక్కడే ఉన్న చోటామియా పకపకానవ్వాడు. రెండడుగులు ముందుకేసి అఖిలాండం గడ్డం పట్టుకుని ఊపుతూ "బడా చలాకీ ఔరత్" అన్నాడు.

అఖిలాండం అతడి చేతిని తీసి విదిలించింది. కుడిచేతిని సాచి బలంగా అతడి చెంపపై పెట్టి చరిచింది. దాంతో ఛోటామియా తుళ్లిపడ్డాడు. అంతమందిలోనూ అవమానానికి గురవ్వడంతో రోషం ఎత్తుకుంది. ఆమెపై ఆగ్రహంతో చేతులు చాపుకునిపోయాడు.

అంతలోనే మిలట్రీ ఆఫీసరు నవ్వుతూ వచ్చి అతడి చేయిపట్టుకుని ఆపాడు.

"క్యా నామర్దా ఆద్మీహై తుమ్?" అని అసహ్యంగా చూశాడు.

ఆఫీసరు అలా మందలించడంతో ఛోటామియాకు మరింత అవమానకరంగా తోచింది. అక్కడ ఇంకో క్షణం నిలబడలేకపోయాడు. గబగబా బయటికెళ్లిపోయాడు. తర్వాత అందరూ వెలుపలికొచ్చారు. కోదండరాంరెడ్డిని వెంటతీసుకుని పటేలు ఇంటికి వెళ్లిపోయాడు.

"అమ్మా మీ అల్లుడు రాత్రి వెళ్లిపోవడమే మంచిదయింది" వెళ్లిపోతున్న మిలట్రీ వైపుకు చూసి నిట్టూరుస్తూ అంది అఖిలాండం.

రంగనాయకమ్మ కూతురి మాటలు వినిపించుకున్నట్లు లేదు. మిలట్రీ వెంటవెళ్తున్న భర్తవంక దీనంగా చూస్తూ నిల్చుంది. "మీ నాన్నను ఏం చేస్తారోనమ్మా పాపిష్టి వాళ్లు పట్టుకపోతున్నారు" అంది ఆమె.

(ఇంకా వుంది)

క్యాంపస్ ఛాట్

కె శివలీల

ఎలా ఎదుర్కోవాలి?

నేను నిలదీసి అడిగినా మౌనంగా ఉండేవాడు. అతనేదైనా మాట్లాడితేనే కదా నాకు అతని మనసులో ఏముందో తెలుస్తుంది. అతన్నెలా ఎదుర్కోవాలో అర్థమౌతుంది. ఇలాంటి సిట్యుయేషన్‌లోనే మా డాడీకి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ వచ్చాయి. దాంతో

పట్టరానంత పగ... కసితీరా కొట్టాలన్నంత కోపం... కానీ ఆ ఆస్కారం ఉండదు. ఎందుకంటే... అతను ఏమీ మాట్లాడడు కాబట్టి. నలుగురిలోనూ నిలదీయాలన్నంత కసి... చూపుల్తోనే కాల్చేయాలన్న కక్ష.. కానీ ఆ ఛాన్స్ రాదు. కారణం... అతను ఎదురుపడడు మరి. "హమ్మయ్య... కాలేజీ నుంచి వచ్చేశాను ఇక వాడి బాధ లేదు..." అని రిలాక్సవుతున్న సమయంలో గుబులుపుట్టిస్తోన్న ఫోన్ కాల్స్... వేధిస్తోన్న బ్లాంక్ కాల్స్... ఈ పరిస్థితినే స్టాకింగ్ అంటారు. ఇలాంటి పరిస్థితే మీకొస్తే... 'ఏయ్... క్యాబాత్ కర్ రహాహై...హోల్డ్ యువర్ టంగ్..." అంటూ బుస్సుమంటున్నారా? ఆ స్థానంలో మిమ్మల్ని ఊహించుకోవడానికే అలా ఫీలవుతున్నారంటే.... మరి ఇలాంటి పరిస్థితినెదుర్కొంటున్న వారెలాంటి మానసిక వేధనను అనుభవిస్తున్నారో ఒక్కసారి ఊహించగలరా? పోనీ వారి ఫీలింగ్సేంటో మీకు తెలుసుకోవాలనుందా? అయితే ఈ అమ్మాయిలేం చెబుతున్నారో చదవాల్సిందే...

"ఎవరో వెంటాడుతున్న ఫీలింగ్... వెనక్కు తిరిగి చూస్తేనో... చుట్టుపక్కల వారేమనుకుంటారోనన్న చిన్న సంశయం. అసలెవరూ నన్ను ఫాలో అవ్వట్లేదేమో... నేనే అనవసరంగా భయపడుతున్నానేమో... అన్న సందేహం. అది సందేహం కాదనీ, నిజమేననీ త్వరలోనే గ్రహించాను. అప్పట్నించీ 'అతణ్ణెలా ఎదుర్కోవాలి'అనే ఆలోచనలే... సరిగ్గా చదవలేకపోయేదాన్ని... పోలీస్ కంప్లయింట్ ఇస్తే... హమ్మో... వాడేదైనా ఘాతుకానికి పాల్పడతాడేమో... అన్న ఊహతో అంత ధైర్యం చేయలేదు.

ఇలాంటి పరిస్థితుల్లో ఓరోజు... నేను కాలేజీ దిశగా నడుస్తున్నాను. ఎప్పటిలా వాడూ నా వెనుకే వస్తున్నాడు. ఏదో తెలియని భయం... అడుగులు తడబడుతున్నాయి. ప్రతిరోజూ వాడు నన్ను వెంటాడడం, నేను వాడికి భయపడుతూ ఉండడం. ఇలా ఎన్ని రోజులు... ఇక లాభం లేదు. ఈ రోజుతో వాడో నేనో తేలిపోవాలి అనుకున్నాను. వేగాన్ని తగ్గిస్తూ నడుస్తున్నాను. కొద్దిక్షణాల తర్వాత ఆగిపోయాను. రెండుమూడు సెకన్లు అలాగే నిల్చున్నాను. ఈ పాటికి వాడు నన్ను దాటివెళ్లాలి. కానీ ఆ సూచనలేం కనిపించట్లేదు. వెనక్కి తిరిగి చూశాను. వాడూ ఆగిపోయాడు. నేను వాణ్ణి చూసేలోపల వాడు గోడకంటించిన పోస్టర్‌ను చూస్తున్నాడు. నేను కోపంగా వాడివైపే చూస్తున్నాను. రెండడుగులు ముందుకేశాను. నా కాలేజ్ బ్యాగ్ చేతుల్లోకి తీసుకున్నాను. వాడేదైనా అంటే ఆ బ్యాగ్‌తో ఎదుర్కోవాలని నిర్ణయించుకున్నాను. ఆశ్చర్యం... వాడి అడుగులు వెనక్కుపడుతున్నాయి. నాకు ఎక్కడలేనంత ధైర్యం వచ్చింది. ఆరోజునుంచీ వాడు మళ్లీ నావెంట రాలేదు" అని చెబుతోంది బయాలజీ విద్యార్థిని సౌమ్య.

"ఫీల్ మై లవ్... పాట విన్నారుగా... అదేం చెబుతోంది. ఏదో విధంగా మా ప్రేమను ఫీలవ్వాలనేగా. అదే మేం చేస్తున్నాం. మమ్మల్ని చూసి వాళ్లు భయపడడమూ ఓ ఫీలింగే కదా... కాదంటారా? ఆ పాట విన్న మా క్లాస్‌మేట్స్‌లో కొందరు 'ఎంత మంచి అబ్బాయో' అని అతనికి కాంప్లిమెంట్స్ ఇచ్చారు. మరి అదే నిజజీవితంలో ఎదురైతే వణికిపోతారెందుకు? అలా చేసినవారిని నానారకాలుగా తిడతారెందుకు?" అంటూ స్టాకింగ్‌ను సమర్థించుకోజూస్తున్నాడో ఇంజనీరింగ్ విద్యార్థి. కాగా చాలామంది విద్యార్థులు దీన్ని ఖండించారు.

"ఈ సమస్యను ఒకే రకంగా పరిష్కరించగలమని చెప్పలేం. ఎందుకంటే... అది స్టాకర్స్‌ను, వారి మానసిక స్థితిని బట్టి ఉంటుంది. ఇలా ప్రవర్తిస్తున్న వారిలో ఎక్స్ - బాయ్‌ఫ్రెండ్సూ ఉంటారు. ఇతరులతో పోల్చితే వీరే చాలా ప్రమాదకరం" అంటున్న హరిత తన అనుభవాన్నిలా వివరించింది. "నేను ఇంటర్నెట్ ద్వారా ఒకతనితో ఫ్రెండ్షిప్ చేశాను. ఛాటింగ్‌తో మొదలైన స్నేహం... కాఫీడేలకు వెళ్లే వరకు సాగింది. కొన్ని రోజుల తర్వాత... అతని ప్రవర్తనలో ఏదో మార్పు... అది కచ్చితంగా ఫ్రెండ్షిప్ కాదని తెలుసుకున్నాను. ఫలితం మా ఇద్దరి మధ్య బ్రేకప్... నేనతనితో మాట్లాడడం మానేశాను. అతడు ఆ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నాడు. మా కాలేజీకి వచ్చేవాడు. అక్కడే వేచి ఉండేవాడు. నన్ను ప్రతిరోజూ వెంబడించేవాడు. ఏమీ మాట్లాడేవాడే కాదు. నేను నిలదీసి అడిగినా మౌనంగా ఉండేవాడు. అతనేదైనా మాట్లాడితేనే కదా నాకు అతని మనసులో ఏముందో తెలుస్తుంది. అతన్నెలా ఎదుర్కోవాలో అర్థమౌతుంది. ఇలాంటి సిట్యుయేషన్‌లోనే మా డాడీకి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ వచ్చాయి. దాంతో ఈ సమస్యనుంచి బయటపడ్డాను. లేకపోతే చాలా కష్టమయ్యేది. విషయం ఇంట్లో చెప్పొచ్చు. కానీ ఏమని చెప్పగలను... ఛాటింగ్ ద్వారా స్నేహం చేశానంటే మమ్మీడాడీలు ఊరుకుంటారా? నాకే నాలుగక్షింతలు వేస్తారు. పిచ్చి క్లాస్ పీకుతారు. 'ఇక చదివింది చాల్లే... ఇంట్లో కూర్చో...' అంటారు. అందుకే అప్పట్నించీ నిర్ణయించుకున్నాను. తెలిసిన వారితోనే ఫ్రెండ్షిప్ చేయాలని" అంటోంది ఎంబిఏ మార్కెటింగ్ విద్యార్థిని సాగరిక. కాదంటారా?

సినిమా కబుర్లు

చందు

వివాహంతో జీవితానికి అర్థం... పరమార్థం

సీనియర్ నటి శ్రీమతి జమున చెప్తోన్న కబుర్లు

తల్లిదండ్రుల మాటను ఏనాడూ జవదాటేదాన్ని కాదు. 25 సంవత్సరాలు నిండేటప్పటికి 'పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నావుకదా, ఇక పెళ్ళి చేసుకునే వయసొచ్చింది' అని చెప్పి సంబంధాలు చూడడం మొదలుపెట్టారు. పరిశ్రమలోని వ్యక్తి అయితే అర్థం చేసుకుంటాడు, బయటి వ్యక్తి అయితే అపోహలు, అనర్థాలు ఎదురవుతాయి అన్నారు తోటి హీరోయిన్లు. నిజానికి ఈ విషయంలో లోపలి వ్యక్తులు, బయటివారు అనే బేధాలు ఉత్తభ్రమ. అంతా వారివారి సంస్కారంమీద ఆధారపడి ఉంటుందని కొట్టిపారేశాను. దూరపు చుట్టరికం వున్న సంబంధం ఒకటొచ్చింది. పేరు రమణారావు. తిరుపతి యూనివర్సిటీలో పి. హెచ్.డి చేస్తున్నారు. 'ఏమండీ మీరు నటించమంటే నటిస్తాను. మానేయ్యమంటే మానేస్తాను. తర్వాత లేనిపోని అపోహలకు, అపార్థాలకు తావివ్వడం దేనికి?' అని ఆయనతో అంటే 'నటన అనేది దేవుని వరం. ఇవాళ నేను హీరో కావాలనుకుంటే అవగలనా, నా కోసం నువ్వు సినిమాలు మానేయాల్సిన అవసరం ఏమాత్రం లేదు. నీ కెప్పుడు విసుగొస్తే అప్పుడు మానేద్దువుగాని...' అన్నారు. మా పెళ్ళయిన తర్వాత, ఇద్దరు పిల్లలకు తల్లినయిన తర్వాత కూడా హీరోయిన్‌గా కొనసాగడం నా అదృష్టమనే చెప్పాలి. రమణారావుగారితో నా జీవితం ఎంతో ఆనందంగా, అన్యోన్యంగా గడిచింది, గడుస్తోందని చెప్పాలి. జీవితానికి ఒక అర్థం, పరమార్థం వివాహం వల్ల కలిగాయని నా నమ్మకం.

ఇక్కడ స్థిరపడ్డ తొలి కథానాయికను నేను

రాష్ట్రాభిమానం కానీవండి... మావారి ఉద్యోగం అనుకోండి... తెలుగు అభిమానం కానీవండి... ఇక్కడే స్థిరపడాలనుకున్నాను. అలా ఇక్కడికొచ్చిన తొలి కథానాయికను నేనే. 72లో ఇల్లు కట్టుకున్నాను. ఇక్కడే స్థిరపడ్డా నాకున్న మంచి అలవాటేమంటే... మద్రాస్ వెళితే నా తరం తారలందరినీ చూసొస్తాను. రాజశ్రీ, గీతాంజలి, ఎస్. వరలక్ష్మి... కాకపోతే అడ్రస్ దొరకపోవడంతో జి. వరలక్ష్మిగారిని చూడలేకపోయాను. మామధ్యనున్న మధురమైన ఆప్యాయతలు, అనుబంధాలు, ప్రేమాభిమానాలు కలుసుకునేటట్లు చేస్తున్నాయి.

దర్శకురాలిగా నంది అవార్డు అందుకున్నా

దర్శకత్వం వహిద్దామన్న ఉద్దేశంతో ఒక సినిమా తీద్దామనుకుని చేతులు కాల్చుకున్నా. అప్పటికే అన్ని రకాల పాత్రల్లో నటించి ఉన్నా. 'మూగమనసులు', 'శ్రీకృష్ణ తులాభారం', 'ముద్దుబిడ్డ', 'మా గోపి'లోని నా కారెక్టర్స్ బ్రెయిన్‌కి మేతపెట్టాయి. నా అదృష్టమేమో కానీ చిన్నప్పుడే చాలా సంక్లిష్ట పాత్రలు పోషించాను. 'పుట్టినిల్లు' చిత్రంలో చాలా ఉదాత్తమైన పాత్ర పోషించాను. ఇవాళ్టి సినిమాల్లో కథానాయికలు మంగళ సూత్రాలు తీసేసి భర్తను పొమ్మనడం చూస్తున్నాం. యాభై ఏళ్ళ క్రితమే డా॥ రాజారావుగారు నా పాత్ర ద్వారా ఇవ్వాల్టి కథానాయికలను ప్రతిబింబించారు. 'ఛీ... ఛీ... నేవెక్కడ? నేనెక్కడ? కొడుకునే చంపబోయి భ్రష్టుపట్టిపోయావు. నా స్థాయికి నువ్వు చేరుకోలేవు, గెట్ అవుట్' అని మొగుణ్ణి ఛీ కొడుతుంది. అప్పటికి స్త్రీలలో ఇంత చైతన్యం లేదు. 'ఆఁ... మొగుడ్ని కాదంటుందా!' అని జనాలు డబ్బాల్ని వెనక్కి పంపించేశారనుకోండి. 75 వచ్చేటప్పటికల్లా ఇండస్ట్రీలో చిన్న మార్పొచ్చింది. గ్లామర్, పాటలవైపు పయనించింది. ఎందుకీదారిలో మనం వెళ్ళడం? అనుకుని దర్శకత్వం వైపు మళ్ళితే బుర్రకు పనిదొరుకుతుందన్న ఉద్దేశంతో కథల కోసం వెతకటం ప్రారంభించాను. రామానాయుడుగారి దగ్గర డి. కామేశ్వరి రాసిన 'అరుణ' అనే సీరియల్ ఉందని డి.ఎల్. నారాయణగారు చెప్పడంతో ఆయన దగ్గర కథ తీసుకుని సినిమా ప్రారంభానికి సన్నాహాలు ప్రారంభించాము. గోపితో మాటలు, సి. నారాయణ రెడ్డి, కొసరాజు, దాశరథిలచే పాటలు రాయించాం. సంగీత దర్శకునిగా చక్రవర్తిని ఎంపిక చేశాం. షూటింగ్ మొదలు పెట్టడమే తరువాయి. డిస్ట్రిబ్యూషన్ విషయంలో నేను సరిగ్గా చేసుకోలేకపోవడం, అన్ని విషయాలూ చూసుకుంటానని మధ్యలో ఒకాయన రావడం, ఇతరత్రా కారణాల రీత్యా అది సెట్స్‌పైకి వెళ్ళకుండానే ఆగిపోయింది. 25 సంవత్సరాల తర్వాత చివరికి మా అమ్మాయిని పెట్టి 1986 'అరుణ'ను 'డా॥ మమత' అనే టైటిల్‌తో సీరియల్‌గా తీసి దూరదర్శన్‌కి ఇచ్చాం. సినిమా సబ్జెక్ట్‌ని సీరియల్‌గా మలచడం, అందులోనూ నా దర్శకత్వం కావడంతో ఎక్కడా రాజీ పడకుండా ఎపిసోడ్‌కు లక్ష రూపాయిలు ఖర్చు పెట్టి అద్భుతంగా తీశాను. దర్శకురాలిగా నంది అవార్డు అందుకున్నాను. ఇప్పటి డైలీ సీరియల్స్ వందల ఎపిసోడ్స్ సాగదీస్తున్నారు. ఈ మేళమంతా మనకెందుకని దర్శకత్వం జోలికి పోవడం లేదు.

న్యాయంగా మాట్లాడితే డాక్టరేట్ ఇవ్వాలి

సినిమాల్లోకి ఎలా యాదృచ్ఛికంగా వచ్చానో రాజకీయాల్లోకి కూడా అలాగే రావాల్సి వచ్చింది. 1972లో హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్న తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలకు ఎవరు ఆహ్వానించినా వెళ్ళేదాన్ని. 'రంగస్థల వృద్ధ కళాకారుల సమాఖ్య' అనే స్టేట్‌వైడ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ వచ్చి 'అమ్మా మీరు పేద, వృద్ధ కళాకారులకు సేవ చేయాలి. ఇది చాలా పెద్ద సంస్థ. కళాకారులు రోడ్డుమీద పడి బిక్షమెత్తుకుంటున్నారు. వీళ్ళలో సురభి, తోలుబొమ్మలవాళ్ళు, జానపద కళాకారులు... ఉన్నారు. వీరి పరిస్థితి దయనీయంగా ఉంది. మీరు మా సంస్థకు ప్రెసిడెంట్‌గా ఉండాలి' అని మూడు నెలలపాటు ఇంటిచుట్టూ తిరుగుతూనే ఉన్నాడు. ఈయనెవరో! ముక్కూ మొహం కూడా తెలీదు. నా పేరు అడ్డం పెట్టుకుని అడ్డదారులు తొక్కడానికి ప్రయత్నిస్తున్నాడేమోనన్న సందేహం కలిగింది. సంగీత, నాట్య అకాడమీ సెక్రటరీ కృష్ణంరాజుగారి ద్వారా ఇదొక మంచి పెద్ద ఆర్గనైజేషన్ అని తెలిసింది. అప్పుడు నమ్మకం కలిగి ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్‌గా ఉండడానికి ఒప్పుకున్నాను. ఎలక్షన్స్ సమయంలో రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని ఎలా ఉధృతం చేస్తాయో... ఆరకంగా రెండు సంవత్సరాలపాటు రాష్ట్రమంతా తిరిగాను. అప్పటికి నాటకరంగం రూపుదిద్దుకుని 150 సంవత్సరాలు దాటిందనుకుంటా. రంగస్థల చరిత్రలో అప్పటివరకూ ఒక పేదవాడికి కనీసం గజం స్థలం కూడా ఎవరూ ఇప్పించలేకపోయారు. ఆ పని సాధించిన ఏకైక నటిని నేనొక్కదాన్నే. 1978లో రాజమండ్రిలో పెద్ద సెమినార్ పెట్టి చెన్నారెడ్డిగారిని పిలిపించి ఆయన చేతుల మీదుగా 25 మంది కళాకారులకు మా ఆర్గనైజేషన్ ద్వారా గృహ పట్టాలు ఇప్పించాను. మా సమాఖ్యలో పదివేల మంది సభ్యులున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 బ్రాంచిలున్నాయి. పదివేల మంది సభ్యుల్లో ఐదు వేల మంది కళాకారులు లబ్ది పొందేటట్లు కృషి చేశాం. స్థలాలు, ఇళ్ళు, పరికరాలు, పింఛన్ల రూపంలో సహాయం చేశాం. నభూతో నభవిష్యతి చందాన ఫీల్డ్ వర్క్‌లో పాల్గొన్నాను. న్యాయంగా మాట్లాడితే నేను చేసిన సేవా కార్యక్రమాలకు ప్రభుత్వం గౌరవంగా పిలిచి డాక్టరేట్ ఇవ్వాలి.

(ఇంకా వుంది)

నేర్చుకుందాం





రాహుల్ గాలిపటం ఏదోచ్

చిన్నారులూ...రాహుల్‌కు గాలిపటాలు ఎగరెయ్యడమంటే చాలా ఇష్టం. దసరా సెలవులివ్వగానే నేస్తాలతో కలిసి పతంగులు ఎగరెయ్యసాగాడు. ఇంతకీ రాహుల్ గాలిపటం ఏదో చెప్పకోండి చూద్దాం.



పదిహేను తేడాలు గుర్తించండి

ఎవరో చుక్కల్లో చిక్కారు



ఎవరు ఏం తింటారబ్బా!

కింది బొమ్మలో కొన్ని జంతువులు -అవి తినే ఆహార పదార్థాలు వున్నాయి. మీరేం చెయ్యాలంటే ... దేని ఆహారం ఏంటో జతచెయ్యాలి. మరి పెన్సిల్ రెడీనా!



రంగులు అద్దేద్దాం



చిన్నూకి బొమ్మలేయడమే రాదు. కానీ పేద్ద ఆర్టిస్టులా బొమ్మలు వెయ్యాలని కోరిక. అదే విషయాన్ని ఆర్టిస్టు మామయ్యతో చెప్పింది. ప్రతి ఆదివారం నేర్పిస్తానన్నాడాయన. అలా మెల్లమెల్లగా బొమ్మలు వేయడం మొదలెట్టింది చిన్నూ. ఓసారి ఆమె బొమ్మను ఆర్టిస్టు మామయ్య చక్కగా గీసేశాడు. కాకపోతే రంగులు వేయలేదు. మీరేం చేస్తారంటే రంగులు నింపెయ్యండే.

ఇమడనిది ఏదో...



వీటిలో ఇమడనిదేదో...

పైన సరిగ్గా పది జీవులున్నాయికదా. వీటిలో ఒకటి మాత్రం ఇమడదు. దానికి ఒక ప్రత్యేకత వుంది. ఇంతకీ ఆ జీవి ఏదో చెప్పకోండి చూద్దాం.

లీకయ్యే పైపు ఏది?

నేస్తాలూ...ఆ బుజ్జి మెకానిక్‌ని చూస్తే జాలేస్తోందికదూ. పాపం ఏ నెంబరు పైపు లీకవుతోందో? దేన్ని బాగుచేయాలో? తెలియక తికమక పడిపోతున్నాడు. కాస్త మీరు సాయం చెయ్యొచ్చుకదా.



వి. నాగరత్న

డబ్బా బంగారం

రండీ, తీస్కెళ్ళండి...

చిన్నవయసులో 'తోకలేని పిట్ట తొంభై ఆమడలు పోతుంది... ఏమిటది?', 'కిటకిట తలుపులు, కిటారి తలుపులు, ఎంత మూసినా చప్పుడు కావు... ఏమిటవి?' తరహా కొంటెప్రశ్నలడిగి, కోణంగి చూపు చూస్తారు. అంతకుముందే వినివుంటే అందులో థ్రిల్లేమీ వుండదు, టక్కున సమాధానం చెప్పేస్తారు. కానీ సరికొత్తగా వింటే మాత్రం దానిగురించి తెగ ఆలోచించడం... విసుగ్గా గాక అదో ఆటలా భలే తమాషాగా వుంటుంది. ప్లేయింగ్ మెథడ్‌లో చదువు నేర్పాలనుకునే టీచర్లు స్కూళ్ళలో ఏదో రూపంలో క్విజ్ ప్రోగ్రాములను నిర్వహిస్తుంటారు. పాఠాలంటే బోరనుకునే పిలకాయలు కూడా వాటిల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. కనీసం వెనుకనుంచయినా తప్పులోఒప్పులో సమాధానాలు చెప్తుంటారు. అంటే కేవలం ప్రేక్షకపాత్ర వహించకుండా అందులో వాళ్ళూ పాలుపంచుకునేలా చేయగలిగే శక్తి ఆ కార్యక్రమానికుంది. అలా పుట్టిందే పజిల్. అనేక పత్రికల్లో వుండే పదబంధాలు, చిక్కుముళ్ళు, సుడోకు లాంటివాటికి దాదాపు బహుమతులేమీ వుండవు. అయినా సరే అనేకమంది ఆ గళ్ళను ఆసక్తిగా నింపుతుంటారు. ఎక్కువమంది మక్కువచూపే ఏ ప్రక్రియా కూడా ఒకపట్టాన అంతరించదు. మహా అయితే కాస్త రూపాంతరం చెందుతుంది. అందుకు నిదర్శనమే ఇప్పుడు మనకు అనేక ప్రైవేట్ ఛానల్స్‌లో ప్రసారమౌతోన్న రకరకాల క్విజ్ కార్యక్రమాలు.

కౌన్ బనేగా కరోడ్‌పతికి ముందు కూడా ఈ తరహా కార్యక్రమాలు వచ్చినప్పటికీ అది అంతకుముందెన్నడూ లేనంత సంచలనాన్ని కలిగించింది. సినిమాల్లో అలాంటి విజయం సాధిస్తే బ్లాక్‌బస్టర్ మూవీ అంటారు. దీనికలాంటి పేర్లేం లేకపోయినా బ్రహ్మాండమైన విజయాన్ని సాధించి కోట్లాదిమంది ప్రేక్షకులను సాధించుకుంది. స్టార్ ప్లస్‌లో రెండేళ్ళపాటు ప్రసారమైందీ కార్యక్రమం. గంట నిడివిగల ఈ ప్రోగ్రాం వస్తోన్నంతసేపూ వీక్షకులు టీవీముందునుంచి కదిలేవారు కాదు. ఆ సమయంలో రోడ్లు ఖాళీగా వుండేవి. మాస్‌ను, క్లాస్‌నూ కూడా ఆకర్షించింది. 'కాన్ఫిడెంట్', 'పక్కా', 'లాక్ కియే జాయ్' అనే మాటలు బిగ్ బి అమితాబ్ కొన్ని వందలసార్లు ప్రయోగించినా 'అబ్బా.. అరిగిపోయిన రికార్డని కామెంట్‌చేయకపోగా ప్రతొక్కరూ వాటిని ఏదో సందర్భంలో ఉపయోగించి నవ్వేవాళ్ళు. అది ఎంతగా జనాదరణ పొందిందంటే ఏదో బియ్యాడీ, బ్యాంకు పరీక్షలకు పుస్తకాలు తయారైనట్లు కేబీసీకి ప్రిపేరయ్యేందుగ్గానూ పుస్తకాలు కూడా అచ్చయి వచ్చాయి. హాట్ సీట్ వరకూ వెళ్ళగలిగితే చాలని వేలాది రూపాయలు ఫోన్లకు ఖర్చుపెట్టినవాళ్ళున్నారు.

'కౌన్ బనేగా కరోడ్‌పతి'కి 'కేబీసీ' అనే షార్ట్ నేమ్ వ్యాప్తిలోకి వచ్చింది. ఆ కార్యక్రమం విపరీతమైన సక్సెస్ సాధించడంతో అటువంటివే మరో రెండు భారీ కార్యక్రమాలను నిర్మించారు. 'చప్పడ్ ఫాడ్ కే దేతే' (సోనీ ఛానెల్) అనే ప్రోగ్రాంను సినీ నటుడు గోవిందా, 'సవాల్ దస్ కరోడ్‌కా' (జీ టీవీ) అనే కార్యక్రమాన్ని నటుడు అనుపమ్ ఖేర్, హీరోయిన్ మనీషా కోయిరాలా నిర్వహించేవారు. అనేక కారణాలవల్ల ఆ రెండూ అనుకున్న స్థాయిలో విజయవంతం కాలేదు. పోతే కేబీసీకి అనుకరణగా ధర్మవరపు సుబ్రహ్మణ్యం హాస్యవ్యంగ్యోక్తులతో ఒక తెలుగు ప్రోగ్రాంను నిర్వహించారు.

ఇక ఇప్పుడైతే అలాంటి కార్యక్రమాలు ముఖ్యంగా తెలుగులో అనేకం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. తేజా టీవీవాళ్ళు 'పట్టుకుంటే పట్టుచీర' అంటూ ఒక లైవ్ కార్యక్రమాన్ని నాలుగేళ్ళ క్రితం మొదలుపెట్టారు. అందులో యాంకర్ సుమ. ఆ టైంలో ఫోను చేసినవారికి నాలుగు లేదా ఐదంకెల సంఖ్య ఒకటి చెప్తారు. అందులో ఒక అంకెను తీసేయడం లేదా నంబరును తారుమారు చేసి వారు చూపిన చీర ధరను అంచనా వేసి చెప్పవల సివుంటుంది. వీరు చెప్పిన ధర, చీర ధర ఒకటే అయితే ఆ చీరను వారికి ఇచ్చేస్తారు. ఇది ఇప్పటికీ ఆదివారాల్లో వస్తోంది. కేబీసీని పూర్తిగా

హలో అనకు...
అవాక్కయ్యారా అను

మా బామ్మకు ఏనభయ్యేళ్ళు దాటాయి. ఆవిడ ఈ బంగారపు కార్యక్రమాలన్నీ చూస్తుంది తెలుసా? ఆవిడ పోరు భరించలేక ప్రతివారమూ ఫోన్ నంబరు ఎన్‌రోల్ చేస్తుంటాను. ఆ ఫోన్లకు, వాళ్ళ ఎస్సెమ్మెస్‌లకూ గాను తడిసి మోపెడు బిల్లొస్తోంది. ఇక పన్నెండునుంచీ ఒంటిగంటవరకూ ఎవరైనా ఫోన్ చేస్తే చాలు 'హలో అనకు... అవాక్కయ్యారా అను' అని హెచ్చరిస్తుంది. రెండుసార్లు వాళ్ళనించి ఫోనొచ్చింది. ఏదో పనిలో వున్న నేను అంతకుముందు ఏం గిఫ్ట్ గెలుచుకున్నారో చెప్పలేకపోయాను. మా బామ్మ ఏవో సైగలు చేస్తోంటే నాకేమో అర్థంకాలేదు. ఈలోపు వాళ్ళు కాస్తా డిస్‌కనెక్ట్ చేశారు. ఇక బామ్మ ఎలా తిట్టిందంటే... ఎందుకులెండి? ఇప్పుడైతే ఆ గంటసేపూ అటూఇటూ వెళ్ళకుండా ప్రోగ్రాం చూస్తాను. ఈసారి మాకే డయల్ చేస్తారేమోనని ఆశగా చూస్తుంటాం. ఫోన్ మ్రోగితే చాలు వాళ్ళేనేమోనని వెంపర్లాట... ఛ్. ఈసారి ఛస్తే నంబర్ ఎన్‌రోల్ చేయకూడదు, అప్పుడీ బాధ వుండదుగా అనుకుంటాను. కానీ బామ్మ ఊరుకోదుగా.. ఆ గంటసేపూ ఎంత టెన్షన్ పడ్తామో మాకే తెలుసు.

మాలాగా ఎందరో పాపం?

దుర్గ, వనస్థలిపురం,

అనుకరిస్తూ మా టీవీలో 'బ్రెయిన్ ఆఫ్ ఆంధ్రా' అనే కార్యక్రమం మొదలైంది. అందులో యాంకర్ ఝాన్సీ వర్క్ చేసిన చీరలు కడుతూ రొటీన్‌కు కొంచెం భిన్నంగా కనిపించడం ప్రారంభించింది. అమితాబ్ స్థాయికి ఏమాత్రం తులతూగకపోయినా కొన్నాళ్ళపాటు అది కూడా కొందరు ప్రేక్షకులను సంపాదించుకుంది. తర్వాత 2005 జూలైలో జీ తెలుగు ఛానల్ గోల్డ్ రష్‌వారి 'మీ ఇల్లు బంగారం కానూ...' అంటూ ఉదయభానుతో ఒక గేమ్ షోను మొదలుపెట్టారు. అక్కడితో కార్యక్రమం డబ్బునుంచి బంగారానికి మారింది. ఆడవాళ్ళు నగలు, బంగారం పేరు చెప్పగానే బుట్టలో పడిపోతారని బాగానే గ్రహించారు. సినిమాకైనా, టీవీకైనా ప్రధాన టార్గెట్ ఆడవాళ్ళే మరి. అందులో తల్లీకూతురు, అత్తాకోడలు - ఇలా ఏదో ఒక ద్వయం వుంటుంది. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడాన్ని బట్టి బంగారాన్ని గెలుచుకుంటారు. ప్రశ్నలు ఎప్పుడో తప్ప ఏమంత జటిలంగా వుండవు. అందులో యాంకర్ని చాలా ప్రత్యేకమైన గెటప్‌తో గ్లామరస్‌గా చూపించడం మొదలుపెట్టారు.

తొమ్మిది నుంచి పదివరకూ సాగే గంట నిడివిగల ఈ కార్యక్రమాన్ని ఆడవాళ్ళు చాలా ఇష్టంగా చూడటం మొదలుపెట్టారు. ఉదయభాను దశ తిరిగిపోయింది. ఉన్నట్టుండి అనేక ప్రోగ్రాములకు అవకాశాలు తన్నుకుంటూ వచ్చాయి. ప్రస్తుతం ఆమెని నంబర్ వన్ యాంకర్ అంటారు. జీ ఛానల్లోనే ఈ ఏడాది ఏప్రిల్లో 'మాయా బజార్' అనే మరో గేం షో మొదలైంది. అది ఆదివారం రాత్రి తొమ్మిది నుండి పది వరకూ వస్తుంది. ఇందులో టీవీ, మోటార్ బైక్ లాంటి భారీ బహుమతులున్నాయి.

'మీ ఇల్లు బంగారం కానూ...' ఇన్‌స్పిరేషన్‌తో (మరి నిన్నగాక మొన్నొచ్చిన జీ ఛానల్ ఇందరు ప్రేక్షకులను కొల్లగొట్టుకుపోతోంటే తెలుగులో తొలి ప్రైవేట్ ఛానల్‌వాళ్ళు ఊరుకుంటారా?) జెమినీలో సినీ నటి, సీరియళ్ళ కథానాయిక రాధికతో 'బంగారం మీకోసం' అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఇందులో రాధిక స్థానంలో సినీనటి రమ్యకృష్ణ వచ్చారు. 'మీ ఇల్లు బంగారం కానూ...' సోమవారం నుండి శుక్రవారం వరకూ కాగా 'బంగారం మీకోసం...' శని, ఆదివారాల్లో మాత్రమే ప్రసారమౌతుంది. అందుగ్గానూ 'హమ్మయ్య, వీటిల్లో ఏదీ మిస్ కానక్కర్లా' అని సంబరపడ్తున్నారు కొందరు. ఇందులో కూడా యాంకర్ అనేక అలంకరణలతో సౌందర్యరాశిగా దర్శనమిస్తుంది. ఖరీదైన వస్త్రాలు, నగలతో దేదీప్యమానంగా వెలిగిపోతుంది. ఇందులో రెండు కుటుంబాలు పాల్గొంటాయి. అంచెలంచెలుగా ప్రశ్నలడుగుతారు. సమాధానాలు కరక్టుగా చెప్పినకొద్దీ ఇచ్చే బంగారం పెరుగుతుంటుంది. ఇతర అనేక కార్యక్రమాలకు మల్లేనే ఇందులోనూ మధ్యలో ప్రేక్షకులకో ప్రశ్న వుంటుంది. సమాధానం ఎస్సెమ్మెస్ చేయమంటారు.

కార్యక్రమాలకు ఎన్నుకునే పద్ధతి

1. కేబీసీకి మొదట ఫోన్ చేయాలి. ఆ లైన్ దొరకడమే చాలా కష్టం. అదృష్టం కలిసొచ్చి నంబర్ కలిస్తే వాళ్ళు కొన్ని ప్రశ్నలడుగుతారు. వాటికి సరైన సమాధానాలు చెప్పగల్గితే ఒక తేదీ చెప్పి, ఆవేళ తామే తిరిగి ఫోన్ చేస్తామని చెప్తారు. అప్పుడడిగిన ప్రశ్నలక్కూడా కరక్ట్ సమాధానం చెప్పినట్లయితే కేబీసీకి ఆహ్వానం వస్తుంది. ఇక అక్కడ ఆవేళ వచ్చినవాళ్ళకు ఒక ప్రశ్న అడుగుతారు. వాళ్ళలో ఎవరు ముందు బజర్ నొక్కి సమాధానం చెబితే వాళ్ళు హాట్‌సీట్‌కు వెళ్తారు. వాళ్ళ త్వరగా ఓడిపోతే మాత్రమే అక్కడున్నవారిలో మరొకరికి, ఇంకొకరికి అవకాశం వస్తుంది. లేదంటే అంత ప్రయాసా బూడిదలో పోసిన పన్నీరే నన్నమాట. 2. మొత్తం కార్యక్రమాన్నే అనుకరించారు గనుక 'బ్రెయిన్ ఆఫ్ ఆంధ్రా'కు కూడా ఫోన్లో ప్రశ్నలడిగి తీసుకునే పద్ధతే. 3. 'పట్టుకుంటే పట్టుచీర', 'కనకవర్షం', 'అవాక్కయ్యారా' లాంటి కార్యక్రమాలకు ప్రేక్షకులు స్టూడియోకు వెళ్లనవసరం లేదు. లైవ్ ప్రోగ్రాంలో నంబర్ కలిస్తే చాలు మాట్లాడొచ్చు. 4. 'మీ ఇల్లు బంగారం కానూ...', 'మాయాబజార్', మొదలైన ప్రోగ్రాములకు నంబర్ ఎన్‌రోల్ చేసుకుంటే అది ఆర్నెల్లపాటు వర్తిస్తుంది. నిర్వాహకులు ఫోన్‌చేసి షూటింగ్ సమయం చెప్తారు. వచ్చినవాళ్లలోంచి లాటరీ పద్ధతిలో ఎంపిక చేసుకుంటారు.

ఖర్చు - లాభం

మామూలుగా ప్రతి అరగంటకూ నాలుగు నిమిషాల ప్రకటనలనేది లెక్క. వ్యూవర్‌షిప్ ఎక్కువున్నట్లయితే ప్రతి పావుగంటకు.. కొన్నిసార్లు ప్రతి పదినిమిషాలకు కూడా ప్రకటనలొస్తాయి.

యాడ్ రెవెన్యూ సుమారుగా: (10 సెకన్లకు)
జెమినీ: 12 - 14 వేలు, ఈటీవీ: 10 - 12 వేలు,
మాటీవీ: 5 వేలు, జీ తెలుగు: 2 వేలు సుమారుగా ఒక కార్యక్రమానికయ్యే ఖర్చు లక్ష నుండి రెండులక్షల వరకూ కాగా

పిచ్చి ప్రశ్నలు

'**క**కవర్షం' మా పిల్లలు పెడ్తారు గనుక ఎపుడైనా చూస్తాను. అందులో అడిగే ప్రశ్నలు ఐదో తరగతి పిల్లలు కూడా చెప్పగలిగేంత తేలిగ్గా వుంటాయి. 'మీకెన్ని కళ్ళు?', 'మనం శ్వాస పీల్చుకునే అవయవం పేరేంటి... క్లూ చెప్పనా... దానికి ముక్కుపుడక పెట్టుకుంటారు.. ఏదీ తెలిసిందా?' తరహా పిచ్చి ప్రశ్నలు. పైగా అవతలివాళ్ళు ఫోన్లో వాటికి కరక్టు జవాబులు చెప్పినట్లయితే ఇక యాంకర్ విపరీతమైన ఆశ్చర్యాన్ని ప్రదర్శిస్తూ 'ఓ... నువ్వు అయ్యేయస్ పాసయ్యావు' అనే మాటను ఎంత ఉద్వేగంగా చెప్తాలో అంతకంటే వందరెట్లు సంబరాన్ని వ్యక్తపరుస్తుంది. అబ్బబ్బా... ఇలాంటివి చూస్తోంటే ఏంటీ చెత్త అని ఎంత వికారం కలుగుతుందో చెప్పలేను.

- జానకి, సికింద్రాబాద్

సరైన జవాబు రాసినవారి పేర్లు లాటరీలో తీసి ఒకరిద్దరికి గిఫ్టులు పంపడం అనేది అన్నింటిలో కామన్.

పోతే మా టీవీ 'మేమేం తక్కువ తిన్లేదు' అనుకుని 'కేపీజే కనకవర్షం' అంటూ ఓ లైవ్ ప్రోగ్రాం ఆరంభించింది. అందులో యాంకర్ ఝాన్సీ ముందుగా ఎన్‌రోల్ చేసుకున్నవారికి ఫోన్లు చేస్తూ ప్రశ్నలడుగుతుంది. సమాధానాలు కరక్టుగా చెప్పినవారికి బంగారం వస్తుంది. అడిగే ప్రశ్నలు మహా సులువైనవి సుమా! ఇదే ఛానల్‌వాళ్ళు 'అవాక్కయ్యారా?!' అంటూ ఇంకో కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. దీన్ని యాంకర్ సుమ నిర్వహిస్తుంది. ఇందులోనూ అంతే. ఎన్‌రోల్ చేసుకున్నవారి నంబర్లకు యాంకర్ ఫోన్ చేస్తుంది. వాళ్ళా సమయంలో ఆ ఛానల్ చూస్తోంటేనే బహుమతులు గెలుచుకోగల్గుతారు. తాజాగా ప్రభాకర్ నిర్వహిస్తోన్న 'యాహూ... ది వెరైటీ గేమ్ షో' ప్రోగ్రాం ఈటీవీలో వస్తోంది. ఇది ప్రధానంగా సినిమాకు సంబంధించిన ప్రశ్నలతో సాగుతోంది.

✿ ✿ ✿

ఈ నగదు, నగలు, చీరలు, ఖరీదైన వస్తువులు ఇచ్చే కార్యక్రమాలకు ప్రేక్షకాదరణ బాగా పెరిగింది. 'సీరియళ్ళదేముంది ఉత్తి కాలక్షేపం తప్ప... ఇవైతే పుణ్యమూ, పురుషార్థమూ అన్నట్లు కాలక్షేపంతోబాటు ఏమైనా సంపాదించుకునే వీలూ వుంది' అంటున్నారు చాలామంది. మరికొందరేమో 'ఆ.. చోద్యంగాకపోతే అవన్నీ నిజంగా ఇస్తారా?' అని అపనమ్మకాన్ని వ్యక్తంచేస్తూ, నిష్టూరాలు పలుకుతూనే ఆయా కార్యక్రమాలను వీక్షిస్తున్నారు. ఇలా ఇష్టంగా, అయిష్టంగా చూసేవాళ్ళతోబాటు 'అంతా నాన్సెన్స్' అని చప్పరించేసి అలాంటివి కనిపించగానే ఛానల్ తిప్పేసేవాళ్ళూ వున్నారు.

ఇలాంటి క్విజ్ కార్యక్రమాలను లక్షలాదిమంది చూస్తోన్నప్పటికీ వీళ్ళు నిజంగా ఇవన్నీ ఇస్తున్నారా? ఇస్తే ఎలా ఇవ్వగల్గుతున్నారు? డబ్బు చెట్లేమీ లేవే... బంగారం చూస్తే తులం పదివేల పైచిలుకుంది. ఇంతింత చిట్టిపొట్టి ప్రశ్నలకు ఇన్నిన్ని గ్రాముల బంగారం ఇంత ఉదారంగా ఎలా ఇచ్చేస్తున్నారు? వాళ్ళు చెప్పిన అంకెనే కాస్త అటూఇటూ చేసి సరైన ధర చెప్పినంత మాత్రాన పట్టుచీర ఎందుకిచ్చేస్తున్నారు? వాళ్ళేం మన పుట్టింటివారా లేక అత్తింటివారా? కేవలం వాళ్ళ కార్యక్రమాన్ని వీక్షించి అంతకుముందు ఏం బహుమతి గెలుచుకున్నారో చెప్పినంత మాత్రాన విలువైన సామగ్రిని ఎలా ఇవ్వగల్గుతున్నారు? - మొదలైన అనేక సందేహాలు వ్యక్తపరుస్తున్నారు.

ఇందులో రెండు రహస్యాలున్నాయి. ఒకటి ఛానల్ ఏ రకంగానైనా సరే వ్యూవర్‌షిప్‌ను పెంచుకోగల్గితే ప్రకటనలు దండిగా వస్తాయి. పత్రిక్కయినా, టీవీకైనా ప్రధాన రాబడి దానివల్లేగదా. పోతే సమర్పకులు వుండనే వుంటారు. వ్యూవర్‌షిప్ బాగా వున్నట్లయితే ఇచ్చేదంతా వాళ్ళు చూసుకుంటారు. పెద్దగా ప్రేక్షకాదరణలేని ఛానళ్ళయితే ఆయా వస్తువులు లేదా బంగారం వాళ్ళే ఇస్తారు. అత్త సొమ్మును అల్లుడు దానం చేసినట్లు సమర్పకులో, టీవీవాళ్ళో కదా ఇస్తోంది, మన జేబులో సొమ్ము కాదుగదాని ఇంత తేలికైన ప్రశ్నలడగడం న్యాయమా, వాళ్ళూరుకుంటారా - అంటే అలాంటి దిగులేం పెట్టుకోనక్కర్లేదు. అవధానులు మాత్రమే చెప్పగలిగే, నిఘంటువులు చూసి మాత్రమే అర్థంచేసుకోగల, అయ్యేయస్, ఐపీయస్‌లు ఆన్సర్ చేయగలిగేంత కఠిన, జటిల ప్రశ్నలడిగితే ఆ కార్యక్రమానికి ప్రేక్షకులు ఎవరూ మిగలరు. అంత జ్ఞానార్జనకోసం వాటిని చూడరు. కేవలం కాలక్షేపంకోసం చూస్తారు. యత్ భావం, తత్ భవతి అన్నట్లు వ్యూవర్‌షిప్ ఎక్కువైనకొద్దీ ప్రకటనలు ఎక్కువొస్తాయి. యాడ్ రెవెన్యూ పెరుగుతుంది.

మొత్తానికి ఈ కార్యక్రమాలు రూపొందించడంలో ఆయా ఛానళ్ళకు, నిర్మాతలకు, సమర్పకులకు మంచి రాబడిరీత్యా వాళ్ళ ప్రయోజనం వాళ్ళకున్నట్లే, వీక్షకులకూ కాలక్షేపంతోబాటు ఏమైనా కలిసొస్తుందనే ఆశ వుంది. ఆ ఆశతోనే అయస్కాంతానికి ఇనుము ఆకర్షింపబడినట్లు టీవీకి కళ్ళప్పగించేస్తున్నారు. అంటే ఇవి చూసేవాళ్ళంతా ఇనుపముక్కలా అని కోప్పడకండేం. అది కేవలం ఉదాహరణ అంతే...





ఆరోగ్యం

డాక్టర్ టి. శంకర్
డాక్టర్ గాడ్స్ డెంటల్ హాస్పిటల్స్, క్లాక్‌టవర్ ఎదురుగా, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్.

మధుమేహం దంత సమస్యలు

మధుమేహం ఒక సంక్లిష్ట వ్యాధి. ఈ వ్యాధివల్ల మనిషి శరీరంలో కార్బొహైడ్రేట్లు, లైపిడ్లు, ప్రోటీన్‌ల జీవక్రియలో లోపాలు ఏర్పడతాయి. ఇన్సులిన్ ఆధారిత మధుమేహం (టైప్-1, లేదా ఐడిడిఎం) ఇన్సులిన్ అనాధారిత మధుమేహం (టైప్2 లేదా ఎన్ఐడిడిఎం) అని మధుమేహం రెండు రకాలుగా ఉంటుంది. సరైన వ్యాధి నిర్ధారణ చేయించుకోని కారణంగా అనేకమంది ప్రాణాపాయ స్థితిని కొనితెచ్చుకుంటున్నారు. వీటిలో ఇన్‌ఫెక్షన్లకు గురయ్యే అవకాశాలు పెరగడం, వ్యాధి త్వరగా నయం కాకపోవడం, న్యూరోపతి, రెటినోపతి సూక్ష్మరక్తనాళాల లోపలి భాగాలు మందంగా ఏర్పడి రక్త సరఫరాకు ఉన్న మార్గం సన్నబడటం, గుండె గోడలు దెబ్బతినడం, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే నాళాలు దెబ్బతినడం వంటి పలు సమస్యలున్నాయి.

రక్తంలో చెక్కెర స్థాయి గణనీయంగా పెరగడం మధుమేహంలోని ప్రధాన లక్షణం, టైప్-1 మధుమేహంతో బాధపడే వ్యక్తుల్లో ఈ రకమైన సమస్యలు మరింత ఎక్కువగా ఉంటాయి. రక్తంలో చెక్కెర శాతాన్ని నియంత్రించడం మధుమేహ వ్యాధికి చేసే చికిత్సలో తొలి అంశం. ఈ వ్యాధికి గురైన వ్యక్తుల్లో దీర్ఘకాలికంగా రక్తంలో చక్కెరశాతం అధికంగా ఉంటే పలు శారీరక అనారోగ్యాలతో పాటు నోటికి (చిగుళ్ళ, దంతాలు) సంబంధించిన వ్యాధులు కూడా సోకే అవకాశాలున్నాయి.

కనుక మధుమేహ వ్యాధిని నియంత్రించాలంటే ఒక ప్రణాళికను రూపొందించుకోవాలి. దీనికోసం రోగి వయసు పాఠశాల లేదా కార్యస్థలంలో ఎదురయ్యే పరిస్థితులు, శారీరక శ్రమ, వాడుతున్న మందులు, ఆహారపు అలవాట్లు, రోగి వ్యక్తిత్వం, ప్రస్తుతం వారికున్న అనారోగ్య సమస్యలు, నోటికి సంబంధించిన సమస్యలు.. మొదలైనవాటి గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాల్సి ఉంటుంది.

నోటికి సంబంధించిన సమస్యలు:

చిగుళ్ల వ్యాధి: నోటికి సంబంధించిన ఆరోగ్య సమస్యల్లో ప్రధానమైనది చిగుళ్ల వాపు లేదా జింజివైటిస్. మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోనివారు అత్యధికంగా ఈ వ్యాధికి గురయ్యే అవకాశాలున్నాయి.

చిగుళ్ల వాపుతో ఈ వ్యాధి ప్రారంభమై క్రమంగా దంతక్షయానికి దారి తీస్తుంది.

టైప్-1 మధుమేహం, రెటినోపతి వ్యాధులతో బాధపడుతున్నవారు 40-50 సంవత్సరాల వయసులో తీవ్రమైన దంత సమస్యలతో బాధపడతారు. ఈ కారణంగా టైప్-1 మధుమేహవ్యాధిగ్రస్తులు నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, నిర్ణీత కాల వ్యవధుల్లో దంత వైద్యుడిని సంప్రదించడం అవసరం.

సాధారణ ఆరోగ్యవంతులకంటే టైప్-2 మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో చిగుళ్ల వ్యాధి సోకే అవకాశాలు మూడురెట్లు అధికంగా ఉంటాయి. అలాగే మధుమేహంతో బాధపడుతూ ధూమపానం చేసేవారిలో చిగుళ్లకు సంబంధించిన వ్యాధులు సోకే అవకాశాలు 20 రెట్లు అధికంగా ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులలో దంతాలపై గార ఏర్పడటమే కాకుండా పెరియోడాంటైటిస్ సోకి అనేక రకాల ఇతర సమస్యలు కలుగుతాయి.

మధుమేహ వ్యాధిగ్రస్తుల్లోనూ, సాధారణ ఆరోగ్యవంతుల్లోనూ చిగుళ్ళ, దంతాలపై చేరే సూక్ష్మక్రిములు ఒకే రకమైనవిగా గుర్తించారు. అయితే మధుమేహంలో కణజాలం త్వరితగతిన క్షీణిస్తుంది. కనుక వారిలో వ్యాధిసోకే అవకాశాలు అధికంగా ఉంటాయి.

దీర్ఘకాలికంగా పెరియో డాంటల్ వ్యాధితో బాధపడుతున్నవారిలో ఈ వ్యాధి కారణంగా మధుమేహన్ని నియంత్రించడం కూడా కష్టమవుతుందనడానికి అనేక ఆధారాలున్నాయి. లాలాజల గ్రంధులలో చక్కెర అధిక శాతంలో ఉండటం కూడా దంతాలకు సంబంధించిన వ్యాధులు సోకడానికి ముఖ్య కారణం. కనుక మధుమేహన్ని నియంత్రించడానికి చేసే చికిత్సలో పెరియోడాంటల్ చికిత్స కూడా చేర్చాల్సి ఉంటుంది.

లాలాజల గ్రంధుల లోపాలు

లాలాజల గ్రంధుల పని తీరులో లోపాలు, నోరు ఎండిపోవడమనే లక్షణాలు మధుమేహ వ్యాధిగ్రస్తులలో అధికంగా కనిపిస్తాయి. దీనికి అంతర్‌స్రావ గ్రంధుల పనితీరు దెబ్బతినడం కాని, జీవక్రియలో లోపాలు కాని, అంతర్‌మూత్ర విసర్జన కాని కారణమవుతాయి. లాలాజల ఉత్పత్తి తగ్గడం వలన కాని, లాలాజలంలో సంభవించే మార్పుల వలన కాని నోటి ఆరోగ్యం దెబ్బతిని దంతక్షయానికి దారితీస్తుంది. పిన్న వయసులోనే మధుమేహంతో బాధపడుతున్నవారిలో దంతక్షయం అధికంగా ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీనికి, లాలాజల గ్రంధుల పనితీరులో లోపాలకు సంబంధం ఉన్నట్లు వెల్లడైంది.

ఇటువంటి సమస్యలతో బాధపడుతున్నవారికి ఫ్లోరైడ్‌తో కూడిన ఔషధ ద్రవాలను నోరు శుభ్రపరచుకోవడానికి ఇవ్వడంద్వారా చికిత్స చేయవచ్చు.

కాండిడియాసిస్

నోటికి సోకే అవకాశం వున్న వ్యాధుల్లో ప్రధానమైనది కాండిడియాసిస్. రక్తంలో చక్కెర శాతం అధికంగా ఉన్నప్పుడు కనిపిస్తుంది. నాలుక మీద పొరలు ఏర్పడటం, నాలుక వాపు తదితర లక్షణాలు ఉంటాయి.

నోటిలో మంట

నోటిలో లేదా నాలుక మంటగా అనిపిస్తున్న వారిలో ప్రత్యేకించి ఎలాంటి లక్షణాలూ పైకి కనిపించవు. అయితే మధుమేహంలో నోటిలో మంటగా ఉండటమనే లక్షణం కనిపిస్తుంటుంది. అంతే కాకుండా మధుమేహంలో సోకే న్యూరోపతి వ్యాధిలో పాదాలు కూడా మంటగా అనిపిస్తాయి. ఇవే కాకుండా అనేక రకాలైన నోటికి సంబంధించిన లక్షణాలైన నోరు ఎండిపోవడం, బరువు తగ్గడం, బలహీనత వంటి సమస్యలతో బాధపడుతూ... దంత చికిత్సకు వచ్చినప్పుడు వారిలో మధుమేహాన్ని నిర్ధారించే అవకాశం దంతవైద్యుడికి ఉంటుంది.

మధుమేహం టైప్-1 లేదా టైప్-2 నియంత్రణలో ఉన్నప్పుడు ఆ వ్యక్తి దంత సమస్యలకు చేసే చికిత్స వలన వ్యాధి పెరిగే ప్రమాదం ఉండదు.

కనుక సాధారణ ఆరోగ్యవంతులకు చేసే చికిత్స మాదిరిగానే మధుమేహం నియంత్రణలో ఉన్న వారికి కూడా చికిత్స చేసి స్వస్థత చేకూర్చవచ్చు.

కథ

ఇదో సర్కస్

ఎన్.సత్యనారాయణ

"ఏడు ఓవర్ల మ్యాచ్. రెండు టీంలు ఫీల్డింగ్ చేస్తాయి. ఎంపైర్ లేడు. మంత్ర అపార్ట్‌మెంట్ కౌంపౌండ్‌కు తాకితే ఫోర్. డైరెక్ట్‌గా బాల్కనీకి, లక్ష్మీ అపార్ట్‌మెంట్‌కు తాకితే అవుట్" అంటూ ఆట నిబంధనలు చెప్పి ముగించాడు భార్గవ్.

మంత్ర అపార్ట్‌మెంట్ పక్కనే లక్ష్మీ అపార్ట్‌మెంట్ ఉంటుంది.

"అదేంటి లాస్ట్ వీక్ ఆడినప్పుడు మనం మంత్ర అపార్ట్‌మెంట్ తాకితే సిక్స్ అని పెట్టుకున్నాం కదా" అని మధ్యలో జోక్యం చేసుకుంటూ అన్నాడు రంజిత్.

'ఏం మర్చిపోయావా? లాస్ట్‌వీక్ ఆనంద్ సిక్సర్ కొడితే పద్మా ఆంటీ వాళ్ల ఇంటి కిటికీకి బాల్ తాకింది. అద్దం కూడా పగిలింది. వాళ్లెంత సీరియస్ అయ్యారో తెలుసుగా..." అన్నాడు భార్గవ్.

ఆ ఎనిమిదిమందీ సర్దుకొని ఆట ప్రారంభించారు. ఇదంతా లక్ష్మీ అపార్ట్‌మెంట్ నాల్గోఫ్లోర్‌లో బాల్కనీలో నిల్చున్న మురళీ గమనిస్తున్నాడు. ఆటలో నిమగ్నమైన ఆనంద్ పైకి చూడగా మురళీ కనిపించాడు. వెంటనే చేతులూపాడు. ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ మురళీ వెనక్కు గిరుక్కున తిరిగాడు. ఎవరూ లేరని నిర్ధారించుకున్న తర్వాత కిందికి చూస్తూ తిరిగి చేయి ఊపాడు.

మురళీకి క్రికెట్ ఆటంటే.. చూడటమే. వాళ్ల నాన్న లేనపుడు మట్టుకు బాల్కనీ నుండి ఎంపైరింగ్ బాధ్యతలు చేపడ్తాడు. అంతకుమించి ఇంకేం చేయలేదు.



మొదట ఆనంద్ బౌలింగ్ ప్రారంభించాడు. రంజిత్ బ్యాటింగ్ చేస్తున్నాడు. మొదటి బంతి వికెట్లను తాకుతూ వెళ్లినట్లుగా వెళ్లింది. అందరూ ఒక్కసారిగా... 'ష్ వికెట్ మిగిలిందే' అని నిట్టూర్పు విడిచారు. దీంతో ఏమాత్రం ఉపేక్షించకుండా రెండో బంతిని రంజిత్ ఫోర్‌కు తరలించాడు. మురళీ బాల్కనీ నుండే చప్పట్లు కొట్టాడు. రంజిత్ మరోటి ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నాడు. ఈసారి అవుట్ చేయకపోయినా రన్ ఇవ్వొద్దనుకున్నాడు ఆనంద్.

ఇంతలో 'ఏయ్... మురళీ... బాల్కనీలో ఏం చేస్తున్నావ్...' అంటూ వాళ్ల నాన్న గొంతు ఖంగుమంది. స్నేహితుల ఆటను చూడటంలో నిమగ్నమైన మురళీ వైపు విసురుగా వచ్చాడు.

"ఆ...నేనూ..నేనూ...ఇప్పుడే వచ్చాను" అంటూ తండ్రిని చూస్తూ గుటకలు మింగాడు మురళీ.

చేయి మెలిక తిప్పుతూ "కూర్చో. చదువుకో. ఆటలు చూస్తూ టైం వేస్ట్ చేయకు. తొందరగా తయారుగా. మనం ఇంకో గంటలో వెళ్లాలనే సంగతి తెలుసుగా" అని కోపంతో హెచ్చరించి లోపలికి వెళ్లాడు.

నిల్చున్న మురళీ ఒక్కసారిగా కిందికి సాగిలపడ్డాడు. బాల్కనీకి ఉన్న రైలింగ్ సందుల్లోంచి తన స్నేహితులు ఆడుతున్న దృశ్యం కొంచెంకొంచెంగా కనబడుతోంది.

"ఏయ్, అటూ ఇటూ చూడకు. పుస్తకంపై దృష్టి కేంద్రీకరించు" అంటూ లోపలి నుండి మరోసారి హెచ్చరిక వినపడింది. అంతేగాక పుస్తకాలపై దృష్టి కేంద్రీకరించడంపై అరగంటసేపు లెక్చరిచ్చాడు. "ఏంటి నేనిలా చెబుతూ ఉంటే... గోడవైపు చూస్తున్నావేంటీ?" అని మరోసారి గట్టిగా అరిచాడు.

"ఏం లేదు పాపా... నేను.. నేను.. నా మైండ్‌ను.. జ్ఞప్తికి తెచ్చుకుంటున్నాను"

"ఏం జ్ఞప్తికి తెచ్చుకుంటున్నావు?"

"ఫిజిక్స్‌లో నోబెల్ ప్రైజ్ సాధించిన వారి పేర్లు"

"గుడ్.. కానీ జ్ఞప్తికి తెచ్చుకోవడంలోనే టైం అంతా వేస్ట్ చేయకు. టైం ఎంతో విలువైంది తెలుసా?" అంటూ గద్దించాడు. ఈసారి టైమ్ విలువపై లెక్చరివ్వనందుకు చాలా సంతోష పడ్డాడు మురళీ.

ఆ ఇంట్లో ఆలోచించడం చాలా లగ్జరీ. చివరకు నిద్రపోవడం కూడా లగ్జరీయే. చిన్నప్పుడే అత్యద్భుత తెలివితేటలు ప్రదర్శించే కార్యక్రమాలంటే మురళీ తండ్రికి చాలా ఇష్టం. తన కుమారుడిని 'తెలివిగల పిల్లాడిగా' చేయటమంటే ఇంకా ఇష్టం. అందుకే టైము విలువపై చిన్నప్పటి నుండే లెక్చర్లివ్వడం ప్రారంభించాడు. అనేక జనరల్ నాలెడ్జి పుస్తకాలు ముందు పడేసి కొడుకును చదవమనేవాడు.

చదవటమేకాదు వాటిని నోటికి అప్పగించమంటాడు. కొడుకును పొద్దున్నే నాలుగు గంటలకు లేపుతాడు. ఏయే సంవత్సరం ఏఏ విభాగాల్లో నోబెల్ ప్రైజ్ సాధించారో వారి పేర్లను, సాకర్, క్రికెట్, టెన్నిస్ ఇలా అన్ని వరల్డ్‌కప్ వివరాలను సంవత్సరాలతో పాటుగా మురళీతో కంఠస్థం చేయిస్తాడు. ఇలాంటి 'సర్కస్' ఏదైనా ఉందంటే.. ఆ ముందురోజు అభిషేక్‌కు నరకమే. ఆ రాత్రంతా మెలకువగా ఉండి చదవాల్సిందే. మధ్యలో నిద్రపోతే స్కేలుతో కొట్టి మరీ లేపుతాడు వాళ్ల నాన్న. లేదంటే చేయి మెలిక తిప్పటమో, గిల్లటమో చేస్తాడు. చల్లటి మంచినీళ్లు తెచ్చి ముఖం కడుక్కోమంటాడు. ఏ రెండు గంటలకో నిద్రపోవడానికి అనుమతిస్తాడు. మళ్లీ ఉదయం ఆరుగంటలకే నిద్ర లేపుతాడు.

ఆరోజు ఆదివారం. కొందరు ప్రముఖులు హాజరయ్యే సదస్సుకు వెళ్లేందుకు మురళీ, వాళ్ల నాన్న సంసిద్ధమవుతున్నారు. సమయం దగ్గరపడటంతో గబగబా మెట్లు దిగి రోడ్డుపైకి వచ్చారు. ఓ ఆటోను పిలిచి అందులోకి ఎక్కుతుండగా.. ఇంతలో బాల్ వచ్చి ఆటోకు తాకింది. శబ్దం ఎక్కడి నుండి వచ్చిందో మురళీకి, వాళ్ల నాన్నకు అర్థమైంది. "ఫూల్స్... టైమంతా వేస్ట్ చేస్తారని" గట్టిగా అరుస్తూనే "జ్ఞాపకం ఉన్నాయా? ఆషెస్ సిరీస్‌లోని స్కోర్ల వివరాలు?" అని గద్దించాడు కొడుకునుద్దేశించి తండ్రి.

'సదస్సుకు విచ్చేస్తోన్న చిన్నారులకు, పెద్దలకు స్వాగతం' అని మైకులో గట్టిగా వినపడుతోంది. ఆడిటోరియాన్ని రంగురంగుల పూలతో అలంకరించారు. 'చిన్నారుల అద్భుత తెలివితేటల ప్రదర్శన' అన్న బ్యానర్ ఆడిటోరియానికి వేలాడుతోంది. ఇంగ్లీషులో 'ప్రోడిజీ నైట్' అని ఉంది. మురళీ, వాళ్ల నాన్న ఆటోలో ఆడిటోరియానికి చేరుకున్నారు. కొందరు ప్రతినిధులు ఎదురొచ్చి వారిని లోపలికి తీసుకెళ్లారు. ఈ ప్రదర్శనను 'అద్భుత మేధస్సుగల చిన్నారుల ప్రదర్శన'గా అందరూ అనుకుంటారు. కానీ మురళీ దృష్టిలో అది ఒక 'సర్కస్'.

ఆ ఆడిటోరియంలో మురళీ లాంటి చిన్నారులు చాలామంది ఉన్నారు. వారి తల్లిదండ్రులు కూడా. ఎల్‌కెజి విద్యార్థులతో ప్రదర్శన ప్రారంభమైంది. 'మొదటగా నవజ్యోతి పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఎల్‌కెజి స్టూడెంట్ అనూష మొత్తం 60 తెలుగు సంవత్సరాలను గడగడా చెప్పేస్తుంది' అని అనౌన్స్‌మెంట్ వినిపించింది. 'ప్రభవ, విభవ, శుక్ల, ప్రమోదూత....' అంటూ ఆ చిన్నారి చెప్పటం ప్రారంభించింది. మధ్యలో గుర్తుకురాకపోవడంతో తన తల్లిదండ్రుల వైపు భయంగా చూస్తోంది. మురళీకి తెలుసు ఆ పాప అలా ఎందుకు చూస్తోందో. ఎట్టకేలకు ఆ చిన్నారి 60 సంవత్సరాలను పేర్లను చెప్పేసింది. హాల్లో ఉన్న అందరూ హర్షం వ్యక్తం చేశారు. చప్పట్లు కొట్టారు. ఆ పాప తల్లిదండ్రులు ఉత్సాహంతో పొంగిపోయారు.

అటుతర్వాత ఒకరి వెనుక ఒకరు స్టేజ్ మీదికి వస్తున్నారు. తమ ప్రావీణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. మూడేళ్ల బాలుడు దేశాలు, వాటి జాతీయ జెండాలు, రాజధానులు, కరెన్సీ, మాట్లాడే భాషలు చెప్పాడు. నాలుగేళ్ల బాలిక వేదాల్లోని పలు శ్లోకాలను గడగడా చదివేసింది. కానీ వాటికి అర్థం మాత్రం తెలియదు. ఇలా స్టేజీపైకి వచ్చి తమ ప్రావీణ్యాన్ని ప్రదర్శిస్తున్నవారి కళ్లను నిశితంగా గమనిస్తున్నాడు మురళీ. ఆ కళ్లలో ఎలాంటి ఆనందం లేదు. వెలుగూ లేదు. కొద్దిసేపు పై కప్పును చూస్తుంటే.. మరికొద్దిసేపు ఎదురుగా ఉన్న గోడను చూస్తున్నారు. జ్ఞప్తికి రానప్పుడు తల్లిదండ్రులవైపు భయంతో ఓరగా చూస్తున్నారు. మరికొందరి ముఖాల్లో ఉబికివచ్చిన కన్నీళ్లు కనిపిస్తున్నాయి.

'ఈ కార్యక్రమానికే హైలెట్ అయిన మురళీ వేదికపైకి రావాల'ని అనౌన్స్‌మెంట్ వినపడటంతో ఈ లోకంలోకి వచ్చిపడ్డాడు మురళీ.

వేదికపైకి చేరిన మురళీ వర్షాకాలంలో కప్పలు బెకబెకలాడినట్లుగా... 1901 నుండి ఫిజిక్స్‌లో నోబెల్ ప్రైజులు పొందినవారి పేర్లను, వారి పరిశోధనా వివరాలను, దేశాల పేర్లను చెప్పాడు. ఇలా అవార్డులు, వరల్డ్‌కప్ క్రికెట్ వివరాలు, దేశాల రాజధానులు అన్నీ అప్పజెప్పాడు. అవార్డుల గురించి సభికులు అడిగిన సందేహాలను తీర్చాడు. ఇదంతా కింద ఉన్న న్యాయనిపుణులు నోట్ చేసుకుంటూ మురళీ చెప్పింది తప్పో రైటోనని చూస్తున్నారు.

ఇంతలో.. 'ఎవరైనా సరే క్రికెట్ వరల్డ్‌కప్, క్రికెట్‌లోని స్కోర్లను గురించిన సమాచారం మురళీని అడగొచ్చ'ని వేదికపై ఉన్న ఓ ప్రముఖుడు చెప్పటంతో... ప్రేక్షకుల్లో ఒకరు 1979లో ఆస్ట్రేలియా, కెనడా మ్యాచ్ వివరాల గురించి అడిగారు.

'ఈ మ్యాచ్ 1979లో జూన్ 19 ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగింది. కెనడా కెప్టెన్ మారిసెట్టి. ఆస్ట్రేలియా కెప్టెన్ గ్రెగ్ చాపెల్...' అంటూ వివరాలన్నీ ఘంటాపథంగా చెప్పాడు మురళీ. నిజానికి వరల్డ్‌కప్‌లో ఒక్క మ్యాచ్ కూడా చూడలేదతను. 'పాపా...కేవలం పది ఓవర్లే ఉన్నాయి' అని దీనంగా గత వరల్డ్‌కప్ మ్యాచ్ సందర్భంగా అడిగిన విషయం గుర్తుకువచ్చింది. తనలాగే పోటీలో పాల్గొన్న ఇతర చిన్నారులను చూస్తూ 'ఈ మేధో ప్రదర్శన ఎందుకోసం?' అని అనుకుంటుండగానే మురళీ ఒడిలో బహుమతులు వచ్చిపడ్డాయి. ప్రతి ఒక్కరూ వచ్చి విష్ చేస్తున్నారు. భేష్ అని మెచ్చుకుంటున్నారు. మురళీ వాళ్ల నాన్న గర్వంతో ఉప్పొంగిపోయారు.

''నువ్వు నిజంగా టాలెంటెడ్... భవిష్యత్తులో ఏమవుదామనుకుంటున్నావ్? నీతోటివారికి ఇచ్చే ఏం చెప్పదల్చుకున్నావ్?'' అని అనౌన్సర్ ప్రశ్నించటంతో మురళీలో గడ్డకట్టుకున్న ఆవేశం ఒక్కసారిగా తన్నుకొచ్చింది. "క్షమించండి... ఈ 'సర్కస్'లో పాల్గొనేవారంతా అద్భుత మేధస్సుగల చిన్నారులు కాదు. వాళ్ళూ తోటి పిల్లల్లాగే ఆటలాడుతూ సంతోషంగా గడపాల్సిన వాళ్లే. నిజం చెప్పాలంటే నేనిప్పటి వరకూ ఒక్క క్రికెట్ మ్యాచ్ కూడా పూర్తిగా చూడలేదు. కనీసం స్నేహితులతోనూ ఆడలేదు... బ్యాట్ అయినా పట్టుకోలేదు. ఇంకా ఏమైనా వివరాలు కావాలా?" బొటబొటా కన్నీళ్లు కారుతుండగా ప్రశ్నించాడు.

దీంతో సభకు హాజరైన చిన్నారుల తల్లిదండ్రులు అవాక్కయ్యారు. తప్పు చేశామనే పశ్చాత్తాపంతో తలలు దించుకున్నారు.

వామ్మో నిద్రే

ఆఫీసర్: ఏంటోయ్, పనిచేస్తున్నావా? లేక నిద్రపోతున్నావా?

గుమస్తా: నిద్దరోతే నా పెళ్ళామే కల్లోకొస్తుందండీ బాబూ.. ఇంటిదగ్గర చాలక, ఇక్కడా ఆవిణ్ణి తెచ్చుకుని నేను వేగగలనా మీరే చెప్పండి?!

సింహాద్రి తనకెదురైన అన్నవరంతో "ఏంటోయ్, ఆ ఏడుపుఫేసు? ఎవరో పోయినట్టు?" అన్నాడు.

''పోలేదు, వచ్చారు... మా అత్తామామా" చెప్పాడు అన్నవరం దిగులుగా.

ఫ్లాష్‌బ్యాక్

స్నేహితుల్లో ఒకడు "నేను నుగుణను ప్రేమించడం మొదలలెట్టారా!" అన్నాడు అదో ఎఛీవ్‌మెంట్‌లా.

విన్నవాడు కాస్త యదార్థవాది కనుక "మరి నిన్నమొన్నటివరకూ నువ్వు ప్రేమించిన ఫల్గుణో?" అనడగకుండా వుండలేకపోయాడు.

"ఫ్లాష్‌బ్యాక్‌లు ఎత్తొద్దురా బాబూ!" అన్నాడు నిత్య ప్రేమికుడు మొహం చిట్లిస్తూ.

"నేనొద్దంటున్నా వినకుండా నీ ప్రేమకలాపాల్ని సినిమా కథల్లా నువ్వు వినిపిస్తుంటే ఇలాంటప్పుడు అవన్నీ గుర్తుచేయడానికే అనుకున్నాను" అన్నాడు యదార్థవాది.

శ్రీ కృష్ణ వరప్రసాద్

మనమూ - మన నమ్మకాలు

జానకీబాల

నమ్మకం

"వీధి చివరింట్లో ఉన్నవాళ్ల వినాయకుడికి పాలు తాగిస్తున్నారట. జనం తండోపతండాలుగా వెళ్లి చూస్తున్నారు. మనమూ వెళ్దామా?" అని పక్క ఫ్లాటులో ఉన్న పార్వతి తన పనిమనిషితో కబురు పంపింది.

సుశీలకీ వెంటనే వెళ్లాలని ఉంది. ఇంట్లో ఎవరూ లేరు. అత్తగారు నిద్రపోతోంది. ఆమెని లేపి, విషయం అర్థమయ్యేలా చెప్పి బయలుదేరి వెళ్లేసరికి పుణ్యకాలం కాస్తా దాటిపోతుంది. అయినా ఈ సమయంలో ఇల్లు వదిలి వెళ్లడం అంత మంచిది కాదు. అందుకే టీవీలో చూస్తున్నాం కదా అని సరిపెట్టుకుని వూరుకుంది. వచ్చిన పనిమనిషితో 'ఇప్పుడు కుదరదు' అని చెప్పి పంపేసింది. వింతలు చూడటానికి వీలుపడలేదని విసుగ్గా ఉంది. మళ్లీ టీవీమీదికి చూపు మళ్ళించి తదేకంగా చూస్తోంది సుశీల. ఒకపక్క ఆశ్చర్యంతో ఊపిరాడటం లేదు. మరో మరోపక్క ఇది కలా, నిజమా అని అనుమానంగా ఉంది. ఒకామె చిన్న కటోరీలాంటి దానిలో పాలుపోసి వినాయకుడి విగ్రహం దగ్గరగా తీసుకెళ్లింది. తొండంముందు పెట్టింది. ఆ బొమ్మ పాలు తాగేస్తోందని అందరూ వింతగా చూస్తున్నారు. ఇంతలో... ఫోను మోగింది. ఎత్తి 'హలో' అనగానే అవతలివైపు నుంచి నిర్మల "అక్కా" అంది. ఒక్కసారిగా సుశీలలో ఉన్న విసుగు పటాపంచలయిపోయింది.

"నిమ్మీ ఎలా ఉన్నావ్? నిన్నెంతో తలుచుకుంటున్నా" అంది.

"అప్పుడే నిన్ను నేను, నన్ను నువ్వు తల్చుకోవడం తప్ప మరేం చేస్తాం గానీ, ఒక అర్జంట్ విషయం చెప్పాలని ఇప్పుడు చేశాను" అంది నిర్మల.

"చెప్పు చెప్పు" అంటూ తొందర చేసింది.

"ఏంలేదు. మన రాకేష్‌లా మేదకంగా ఉన్నపిల్లలకి సముద్రపు నీరు తాగిస్తే బాగవుతారట" అంది.

"అదేమిటి? ఆ నీరు ఉప్పగా ఉంటుంది కదా"

"అవును కానీ ముంబైలో సముద్రపు నీరు తియ్యగా మారిపోయింది. ఇది కేవలం దేవుడి మహిమే అని చెప్తున్నారు. ఇది సర్వరోగ నివారిణి అని అందరూ సీసాల్లో, ప్లాస్టిక్ డబ్బాల్లో తీసుకుపోతున్నారు" అని ఆగింది.

"నువ్వు వెళ్లి చూశావా?"

"చూడటమేంటి నీళ్లు కూడా తాగాను. తియ్యగా కొబ్బరి నీళ్లలా ఉన్నాయి"

"అవి మంచివి కావట. వాటిని తాగొద్దని ప్రభుత్వం చెబుతోందిగా"

"అదంతా నాకు తెలీదు. నాకెందుకో మహిమ ఉన్నట్టే అనిపిస్తోంది. మా సదానంద సర్వేశ్వరస్వామి ఇది దైవలీల అంటున్నారు" అంది నిర్మల.

"ఏముంది? నేనొక బాటిల్ నిండా సముద్రపు నీరు పట్టి ఉంచాను. రేపు మా మరిది హైదరాబాద్ వస్తున్నాడు. అతనితో పంపిస్తాను. ఈ విషయాలేం మాట్లాడకు అర్థమైందా? ఎవరి నమ్మకాలు వారివి. ఈ తీర్థం తాగి మన రాకేష్ బాగుపడితే మనకంతే చాలు, ఏమంటావ్?" నిర్మల ముగించింది.

"అదే నిజమైతే చాలు. నాకింకేం కావాలే" అంటూ సుశీల ఫోన్ పెట్టేసింది.

సుశీల రెండో కొడుకు రాకేష్. పదకొండేళ్ల పిల్లాడు. వాడు క్లాసులో మొదటి ర్యాంకు సంపాదించాలని సుశీల ఆశ. వాడు మామూలు విద్యార్థి. వాడి తెలివి పెరగడానికి ఒకసారి డాక్టరువద్దకు తీసుకెళ్లింది సుశీల.

"పిల్లాడు చాలా నార్మల్‌గా ఉన్నాడు. డిఫెక్టేమీలేదు" అంటూ తేల్చాడాయన పరీక్షలన్నీ పూర్తయ్యాక.

"చదువులో ఫస్టుగా లేడండీ" అంది సుశీల.

డాక్టరు నవ్వి "బుజ్జగించి కూర్చోబెట్టి చదివించండి. మరేం ఫర్వాలేదు. నెమ్మదిగా పికప్ అవుతాడు" అని పంపేశాడు.

తన కొడుకును మొదటి ర్యాంకులోకి తేవాలని సుశీల కోరిక. ఏదైనా అతీతశక్తి వల్లే అది సాధ్యమని ఆమె భావిస్తోంది. పూర్తి నమ్మకమేం లేదు కానీ దేని వల్లనైనాసరే తన పని జయప్రదమైతే బాగుండని కోరుకుంటోంది. అందుకే వినాయకుడి బొమ్మ పాలు తాగితే మనకేంటి లాభం? అనుకొని, వెంటనే చెంపలేసుకుని "స్వామీ, వినాయకా క్షమించు తండ్రీ" అనుకుంది. తియ్యగా మారిన సముద్రపు నీరు తాగితే రోగాలు పోతున్నాయనీ, తెలివి పెరుగుతోందనీ అంటే అది లాభసాటిగా ఉంటుంది. మందులకు తగ్గని రోగాలు చిటికెలో మాయమై పోతున్నాయట.

చిన్నప్పుడు అమెజాన్ నది సముద్రంలో కలిసే చోట చముద్రపు నీరు తియ్యగా ఉంటుందనీ, అది విషపూరితమని పుస్తకాల్లో చదివింది. అయినా అదెప్పటి మాటో, ఇప్పుడెందుకు? ప్రభుత్వంవారు ఈ నీళ్ళు తాగొద్దని చెప్తున్నారంటే వాళ్ల రాజకీయాలు వాళ్లవి అని సరిపెట్టుకోవాలి.

మర్నాడు నిర్మల మరిది వచ్చాడు. సముద్రపు నీటి బాటిల్ ఇవ్వలేదు. సుశీల అడగనూ లేదు. సుశీల లాంటి వాళ్లకి ఎలాగోలాగ విజయం రావాలి గానీ పెద్దగా నమ్మకాలేం ఉండవు. వాళ్లకు అనుకూలంగా ఉంటే ఏదైనా నమ్ముతారు. దానికేం ఆలోచన ఉండదు. లేదంటే మానేస్తారు. కొడుకు క్లాసులో ఫస్టు రావడం ఎలా అనే బాధ మాత్రం అలాగే మిగిలింది సుశీలకి.

టీ బ్రేక్

ఎం.వి.ఎస్. శర్మ

ఏం చేయాలి?

"తాతయ్యా స్వర్గం, నరకం అంటే ఏమిటి?" అనడిగాడు మనవడు.
తాతయ్య బోలెడు సరదాపడిపోయి "మనుషులు
చచ్చిపోయాక ఆ రెండిట్లో ఏదో ఒకదానికి పోతారు.
తప్పుడు పనులు
చేసినవాళ్ళు నరకానికి పోతారు. మంచిపనులు చేస్తే
స్వర్గానికి వెళ్తారు" అని వివరంగా చెప్పాడు. తర్వాత
"ఏదీ ఇప్పుడు చెప్పు, స్వర్గానికి వెళ్ళాలంటే ఏం చేయాలి?"
అనడిగాడు. మనవడు బాగా ఆలోచించి "ఆ.. తెలిసింది,
ముందు నువ్వు చావాలి" అన్నాడు.

కానుక

"నా బరువును అర్జెంటుగా తగ్గించే మందు
రాయండి" అంటూ తొందరపడుతోంది ఓ
పేషెంటు.
డాక్టరుగారు "ఏవిటా తొందర?" అనడిగాడు.
"నా భర్త పుట్టినరోజుకు ఇచ్చిన కానుకలో నేను
పట్టడంలేదు మరి" అందామె.
"అయితే సరే. ఈ మందు వాడితే మూడురోజుల్లో
నీకు మీ ఆయన తెచ్చిన డ్రెస్ చక్కగా పట్టేస్తుంది"
అని ఒక మందు రాసిచ్చాడా డాక్టర్.
"డ్రేస్సేమిటీ?
మా ఆయన నాకిచ్చిన
కానుక కారైతేనూ"
అంటూ విసుక్కుందామె ముచ్చటగా.

క్షణంలో

"దేవుడా! నీ లెక్కలో పైసా అంటే కోటి రూపాయలని,
క్షణం అంటే వందేళ్ళని చెప్పేరు పూజారిగారు.
అంచాత నీ లెక్కలోనే ఓ పైసా నాకు పారేయ్" అన్నాడో
భక్త శిఖామణి.
"అలాగేలే... నా లెక్కలోనే ఓ క్షణంలో ఇచ్చేస్తానాగు"
అన్నాడు దేవుడు.

ఎలా తెలిసింది?

"ఏవయ్యా! ఆ కంప్యూటర్ రేటెంత?" అనడిగాడు
మొద్దబ్బాయి అప్పారావు.
"సారీ, నీలాంటి మొద్దవతారానికి దాన్ని అమ్మం"
అని చెప్పాడు సేల్స్‌మాన్.
లాభంలేదని మర్నాడు వేషం మార్చి ఓ పెద్ద
పోలీసాఫీసరులాగా వెళ్ళి మళ్ళీ అడిగాడు
అప్పారావు.
అదే జవాబు చెప్పాడా సేల్స్‌మాన్.
అయినా
ఈసారి ఇంకా ఆలోచించి ఓ ప్రొఫెసర్ గెటప్పులో
వెళ్ళి అడిగాడు.
కానీ సేల్స్‌మాన్ తిరిగి అదే జవాబు చెప్పాడు.
"అవునూ, నేనే వేషంలో వచ్చినా ఎలా
కనిపెట్టేశావోయ్?" అనడిగాడు అప్పారావు.
"ఖాళీ షాటో(ఫ్రేమును చూపించి 'ఈ
కంప్యూటరెంత' అనడిగినా కూడా కనుక్కోలేనా?"
అన్నాడా సేల్స్‌మాన్.

అది సరే...

లేటుగా నిద్ర లేచే అలవాటు వుండటంచేత
రోజూ డ్యూటీకి ఆలస్యంగా వస్తున్నాడు
అప్పారావు.
చెప్పిచెప్పి విసిగిపోయిన బాస్ అప్పారావును
పిలిచి చివరి చిట్కాగా ఓ మాత్ర ఇచ్చి, రాత్రి
పడుకోబోయేముందు అది వేసుకుంటే
ఉదయానే ఠక్కున మెలకువ వస్తుందని
చెప్పాడు.
ఆ రాత్రి అప్పారావు మాత్ర వేసుకుని
పడుకున్నాడు. ఉదయానే బాస్ చెప్పినట్లు
మెలకువ వచ్చింది. ఠంచన్‌గా ఆఫీసుకు
వెళ్ళి "చూశారా బాస్, టైంకే వచ్చేశా"
అన్నాడు సంబరంగా.
"అది సరే, మరి నిన్నంతా ఎక్కడున్నావయ్యా
బాబూ?" అనడిగాడు బాస్ చిరాగ్గా.

మనసా... తెలుసా?

కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్, ఫోన్ : 9849130141

హిప్నో కమలాకర్

నేను పీజీ చేశాను. చాలారోజుల క్రితం ట్రైన్‌లో వెళ్తున్నప్పుడు ఒక వ్యక్తిని చూసి ఆకర్షితురాలినయ్యాను. అయితే మాట్లాడుకోవడానికి మాకు వీలు చిక్కలేదు. సైగలు మాత్రం అయ్యాయి. దిగేటప్పుడు హడావుడిగా ఫోన్ నెంబర్లు కాగితం మీద రాసుకుని మార్చుకున్నాం. మేం ఉండేది తిరుపతిలో. అతని నివాసం హర్యానా. నేనతనికి ఫోన్ చేయగా పరిచయం పెరిగింది. నన్నతడు ప్రేమిస్తున్నాడు. తనను పెళ్ళి చేసుకోకపోతే చనిపోతానంటున్నాడు. నాకూ అతన్ని చేసుకోవాలనే ఉంది. అతనికి ముందే పెళ్ళయిందట. ఆ విషయం కూడా అతను చెబితేనే నాకు తెలిసింది. పెళ్లి విషయం నాకు చెప్పకుండానే నాతో ప్రేమను కొనసాగించే అవకాశం అతనికి ఉన్నప్పటికీ నిజం చెప్పినందుకు నాకు అతనిపట్ల నమ్మకం పెరిగింది. అతన్ని పెళ్ళి చేసుకోనా, వద్దా?

నీలిమ, తిరుపతి

పీజీ చేసిన నీకు మనో వికారాలను అదుపులో పెట్టుకునే పరిపక్వత మాత్రం రాలేదు. నువ్వు చేస్తున్న మొదటి తప్పు వ్యక్తిత్వం గురించి ఏమాత్రం తెలియని వ్యక్తిని పెళ్ళిచేసుకోవడానికి సిద్ధపడడం. ఇక రెండో తప్పు అతనిలో నిజాయితీ ఉందని నువ్వు నమ్మటం. పెళ్ళయిన వ్యక్తిని ప్రేమించటం వల్ల నీ భవిష్యత్తు చాలా సమస్యల్లో పడుతుంది. అంతేకాక, నీవు మరొక స్త్రీ జీవితాన్ని కూడా ప్రశ్నార్థకంగా మారుస్తావు. ఇతరుల సమస్యలకన్నా నీ ప్రేమే నీకు ముఖ్యం అనుకున్నప్పటికీ నిన్ను చాలా గాఢంగా ప్రేమిస్తున్న ఆ పెద్ద మనిషి నీకెంతవరకూ న్యాయం చేస్తాడనేది చాలా స్పష్టంగా కన్పిస్తూనే ఉంది. ట్రైన్‌లో పరిచయాలు చేసుకోవటం వంటి క్యారవాన్ ప్రేమలు కొద్దిరోజులకే అంతరించిపోతాయి. కాబట్టి మీ అమాయకత్వానికి ఫుల్‌స్టాప్ పెట్టి ఆ ఫోన్ ఫ్రెండ్‌కి గుడ్‌బై కొట్టండి.

నాకు పెళ్ళయి రెండేళ్ళయింది. ఒకపాప. ఏడాదిపాటు మేం చాలా సంతోషంగా గడిపాం. ఆ తర్వాత మా కాపురంలో ఒక విచిత్రమైన సమస్య ఏర్పడింది. మా ఆవిడ ఇదివరకటిలా కాక, ప్రతి చిన్నదానికీ ఎక్కువగా చికాకు పెడుతోంది. తనకు కావలసిందాన్ని ఎలాగైనాసరే తీసుకురమ్మని పట్టుపడుతోంది. తీసుకురాకపోతే అన్నం తినటం మానేయటం, ఎక్కువగా ఇరిటేట్ కావటం, తల గోడకేసి బాదుకోవటం లాంటివి చేస్తోంది. గొడవ చల్లారాక, తన ప్రవర్తన పట్ల నిజంగానే బాధపడుతోంది. సారీ! అంటోంది. ఇకముందెప్పుడూ ఇలా చేయను అంటోంది. రెండుమూడు రోజుల తర్వాత పరిస్థితి మామూలే. మా వాళ్ళు ఇదేదో చేతబడి అంటున్నారు. నిజమేనా?

శ్రీకాంత్, గాజువాక

మీ ఆవిడకున్న సమస్య హిస్టీరియా. ఇది చేతబడో, బాణామతో కాదు. అటువంటి మూఢనమ్మకాలకు పోయి పరిస్థితిని మరింత తీవ్రతరం చేసుకోకండి. పెళ్ళయిన ఏడాది దాటాక మీ దాంపత్యంలో ఈ సమస్య తలెత్తింది అంటున్నారు కాబట్టి బహుశా మీ దంపతులిరువురి మానసిక, శారీరక ఒద్దికకు సంబంధించిన ఏదైనా ఒక కారణం చేత మీ ఆవిడలో హిస్టీరియా ప్రవర్తన ఉత్పన్నం అయ్యుండవచ్చు. ఎందుకిలా ప్రవర్తిస్తోందో తెలుసుకోవడానికి మీ ఆవిడతో వివరంగా మాట్లాడవలసి ఉంటుంది. కొంతమందిలో తమ మాట చెల్లుబాటు చేసుకోవాలనే పట్టుదల ఎక్కువగా ఉంటుంది. అలా చెల్లుబాటు చేసే వ్యక్తుల సాహచర్యంతోనే వారిలో భద్రతాభావన సుస్థిరంగా ఉంటుంది. అందుచేత వారి అంతరంగం ఇటువంటి ఒక మొండి వైఖరిని ప్రదర్శించడానికి ప్రేరేపిస్తుంది. తమకు అవసరం ఉన్నా లేకపోయినా కొన్ని వస్తువులను కోరుకుని, వాటిని ఖచ్చితంగా తీసుకురావల్సిందేనని ఆంక్ష పెట్టటం వెనుక ఆ వస్తువుతో వారికి గల అవసరం పాత్ర తక్కువ. కానీ, దానిని దక్కించుకునే నేపథ్యంలో నాక్కావలసిందాన్ని తీసుకొచ్చే వ్యక్తి ఉన్నాడనే మనోధైర్యం వారికి చాలా అవసరం. అందువల్లే ఇలా ప్రవర్తించటం జరుగుతుంది. అయితే దీనివల్ల వాగ్వివాదాలు పెరగటం, కోపతాపాలు చోటుచేసుకోవటం, ఇతరులను కొట్టటం, లేదా తమను తాము కొట్టుకోవటం వంటివి చేయటంవల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాబట్టి మీరు మీకు దగ్గర్లో గల కౌన్సిలర్‌ని కలిసి తగిన సలహా పొందండి.

సమస్యలకు ఆహ్వానం

మీకు లేదా మీవాళ్ళకు మానసికమైన సమస్యలేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి. సైకాలజిస్ట్ **శ్రీ హిప్నో కమలాకర్** తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా: ప్రజాశక్తి ఆదివారం అనుబంధం, ఫ్లాట్ నెంబర్: 1, అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

'మంచు'కొస్తున్న ముప్పు

ఎస్. వెంకట్రావు

అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ 'నాసా' ఇటీవల జరిపిన రెండు అధ్యయనాలు నిజమైతే మానవాళికి పెను ప్రమాదం ముంచుకొస్తున్నట్లే. రెండు రకాల ఉపగ్రహ పరిశోధనా పద్ధతులను ఉపయోగించి 'నాసా' జరిపిన అధ్యయనాలు ఒకే విషయం చెప్పాయి. అదేమంటే, ఆర్కిటిక్ మంచు అతి వేగంగా కరిగిపోతోంది. సముద్ర జలాల్లోని మంచు గతంలోకన్నా వేగంగా అదృశ్యమవుతోంది. గతంలో వేసవి మంచు మాత్రమే కరిగేది. ఇప్పుడు ఉత్తరధృవంలోని శాశ్వత మంచుపొర కూడా కరిగిపోతోంది. మానవజాతి గనుక తక్షణం మేల్కోకపోతే మరో దశాబ్దంలో భయంకరమైన ప్రకృతి వైపరీత్యాలను చూడబోతోంది. అవి ఎంత తీవ్రమైన వైపరీత్యాలంటే వాటి పర్యవసానాలను ఇప్పుడు ఊహించడమే కష్టం. ఇదంతా భూమి వేడెక్కడం (గ్లోబల్ వార్మింగ్) వల్ల, వాతావరణంలోకి 'గ్రీన్ హౌస్' వాయువుల విడుదలవల్ల జరుగుతోందని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రపంచ 'గ్రీన్ హౌస్' వాయువుల్లో 25 శాతం పైగా విడుదల చేస్తున్న అమెరికా, అది ప్రపంచమంతటా వ్యాపింపజేస్తున్న వినిమయ సంస్కృతీ ఈ ఉపద్రవానికి కారణమని నిపుణులు చెబుతున్నారు.

అసలేం జరిగిందంటే... 'నాసా'కు చెందిన కాలిఫోర్నియాలోని జెట్ ప్రొపెల్షన్ పరిశోధనాశాల, మేరీలాండ్‌లోని గోడ్డార్డ్ అంతరిక్ష ప్రయాణాల కేంద్రం ఇటీవల వేరువేరుగా రెండు అధ్యయనాలు జరిపించాయి. ఆర్కిటిక్‌లో వేసవికాలం కూడా కరగకుండా ఉండే మంచు గత రెండు వేసవుల్లో విపరీతంగా కరిగిపోవడం ప్రారంభించిందని జెట్ ప్రొపెల్షన్ పరిశోధనాశాల జరిపిన అధ్యయం తెలిపింది. 2004, 2005... రెండు వేసవుల్లో, అంటే 12 మాసాల కాలంలో ఇక్కడి మంచు14 శాతం కరిగిపోయింది. సాధారణంగా ఈ మంచు కరుగుదల ఏడాదికి 0.15 శాతం ఉంటుంది. ఇది 14 శాతానికి పెరగడంవల్ల ఆర్కిటిక్‌లో 7,20,000 చదరపు కిలోమీటర్ల మంచుపొర కరిగిపోయిందట. దీని వైశాల్యం టర్కీ దేశమంత ఉంటుంది. గోడ్డార్డ్ అంతరిక్ష ప్రయాణాల కేంద్రం నిర్వహించిన అధ్యయనం కూడా ఇదే విషయాన్ని ధృవీకరించింది.

భూమ్మీద మంచు కొన్ని ప్రదేశాల్లో మాత్రమే ఉంటుంది. వాటిలో ఆర్కిటిక్ మంచును శాశ్వత మంచుపొర అంటారు. ఇక్కడ మంచు శీతాకాలంలో కూడా కరగదు. ఇక గ్రీన్‌లాండ్‌లోనూ, ఉత్తర ధృవం చుట్టూతా, అంటార్కిటికా ఖండంలోనూ ఉన్న మంచు వేసవిలో కరుగుతుంది. ఇది కాకుండా హిమాలయాలతో సహా అనేక ప్రదేశాల్లో హిమనీ నదాలు (గ్లేసియర్స్)లో కూడా మంచు దండిగా ఉంది. అయితే ఉత్తర ధృవంలోని ఆర్కిటిక్ మంచు కాకుండా మిగిలిన మంచు పొరలన్నీ వేసవిలో ఎంతో కొంత కరుగుతాయి. ఇంధనాల అధిక వినియోగంతో వాతావరణంలోకి వెలువడే 'గ్రీన్ హౌస్ వాయువుల' వల్ల భూమి వేడెక్కుతుంది. దీన్ని 'గ్లోబల్ వార్మింగ్' అంటున్నారు. దీనివల్ల వేసవిలో మంచు కరగడం రానురాను అధికమవుతుంది. ఫలితంగా ప్రపంచవ్యాపితంగా సముద్రమట్టం పెరుగుతుంది. తీరం వెంబడి నేల సముద్రంలో మునిగిపోతుంది. అనేక దేశాల వైశాల్యం తగ్గిపోతుంది. ఉదాహరణకు సముద్రమట్టం గనుక 5 మీటర్లు పెరగితే బంగ్లాదేశ్ సముద్రం అడుగుకు చేరిపోతుంది. ఈజిప్టులోని చాలా భాగం సముద్రంలో కలిసిపోతుంది. వెనిస్ నగరం అంతమైపోతుంది. అనేక దేశాల్లో కొన్నివేల సముద్రతీర నగరాలు, పట్టణాలు, గ్రామాలు దెబ్బతినిపోతాయి. ఇదే కాదు మంచుపై ఆధారపడి బ్రతికే అనేక జాతుల జీవులు విలుప్తమైపోతాయి. ప్రస్తుతం అసలు పంటలు పండని గ్రీన్‌లాండ్‌లో అప్పుడు బార్లీ వంటి పంటలు పండించొచ్చు. అయితే యూరప్‌లో చాలా భాగాలు దుర్భిక్షం బారిన పడతాయి. ఆఫ్రికా, అమెరికా, ఆసియా ఖండాల్లోని అనేక ప్రాంతాలు దుర్భిక్షానికి గురవుతాయి. దీనివల్ల వచ్చే వాతావరణ మార్పుల వల్ల తుపానులు, వరదలు, దుర్భిక్షాల ఉధృతి పెరుగుతుంది. ఇవన్నీ వేసవికాలం మంచుకరగడం వల్ల జరిగే అనర్థాలని ఇప్పటివరకు శాస్త్రవేత్తలు చెబుతూ వచ్చారు. అయితే ఇప్పుడు ఆర్కిటిక్‌లో శాశ్వత మంచుపొర (పెరిన్నియల్ ఐస్ షీట్) కూడా వేగంగా, మనం ఊహించిన దానికన్నా శీఘ్రంగా కరిగిపోవడం ప్రారంభమైంది కనుక దీని ప్రభావం మరింత వినాశనకరంగా ఉంటుందని వారు చెబుతున్నారు.

"ఇటీవల జరిపిన అధ్యయనాలన్నీ చెబుతున్నదొకటే, వాతావరణ మార్పు చాలా వేగంగా మనం ఊహించినదానికన్నా వినాశన కరంగా ఉంది" అని బ్రిటిష్ ప్రభుత్వానికి గతంలో పర్యావరణ సలహాదారుగా పనిచేసి ప్రస్తుతం లండన్‌లోని ఇంపీరియల్ కాలేజి విజిటింగ్ ప్రొఫెసర్‌గా ఉన్న టామ్ బుర్కె చెప్పారు. ప్రపంచ ప్రభుత్వాలు ఇప్పుడు మేల్కొంటే సరే లేకుంటే తరువాత వారు మేల్కొన్నా కాపాడ్డానికి ఏమీ ఉండదు అని బుర్కె అంటున్నారు. నిజమే 'నాసా' అధ్యయనం తెలిపినట్లు రెండేళ్లలో 14 శాతం ఐస్ ఆర్కిటిక్‌లో కరిగిపోయిందంటే 2070 నాటికి ధృవంలో ఇక మంచు ఉండదన్నమాట. దీని పర్యవసానాలు మనం ఊహించనివిధంగా ఉంటాయి. ఉదాహరణకు, ధృవపు మంచు ప్రభావం సముద్రంలో నివసించే 'ప్లాంక్టన్లు' అనే ఏకకణ హరితజీవులపై ఉంటుంది. మంచుకరిగితే ఇవి నాశనమవుతాయి. అప్పుడు వాటిపై ఆధారపడే అనేక వేల రకాల జీవులు నాశనమైపోతాయి. కొన్ని రకాల తిమింగలాలు కూడా ఈ 'ప్లాంక్టన్ల'ను తిని బతుకుతాయి. 'ప్లాంక్టన్ల' నాశనంవల్ల మొత్తం సముద్ర జీవజాలపు చక్రం దెబ్బతినిపోతుంది. ఇది మానవునికి కూడా వినాశకరంగా పరిణమిస్తుంది. అందుకే ఇటీవల ఈ అధ్యయన వివరాలు వెలువడినప్పటి నుండి శాస్త్రవేత్తల హెచ్చరికలు ఎక్కువయ్యాయి. గతంలో 'గ్రీన్ హౌస్ వాయువుల ప్రమాదం' గురించి చెబితే పెదవి విరిచే శాస్త్రవేత్తలు కూడా ఇప్పుడు ఈ అధ్యయనాల తరువాత అంగీకరించకతప్పడం లేదు. అయితే భూమి వేడెక్కడానికి ప్రధాన కారణమైన అమెరికా ప్రభుత్వం మాత్రం వారి హెచ్చరికలు పెడచెవిన పెడుతోంది. 'గ్లోబల్ వార్మింగ్'పై క్యోటో ఒప్పందం నుండి అది గతంలో వైదొలగింది. ఇప్పటికీ అది ఒప్పందంలో చేరడానికి ఇష్టపడ్డం లేదు. యుద్ధాలతోనే కాదు పర్యావరణాన్ని పాడుచేయడంద్వారా కూడా ప్రపంచ మానవాళికి అమెరికా ఎనలేని హాని చేస్తోంది.

కొత్త పుస్తకాలు

వ్యవస్థ మార్పును కోరే అక్షరాస్త్రాలు



ఒక రచనను ఏ రూపంలో వ్యక్తీకరించినా సమాజం పట్ల రచయితకున్న అభిప్రాయాలతో పాటు రచయిత తాత్వికంగా ఎటువైపు మొగ్గుతున్నాడో తెలుసుకోవడానికి చాలావరకు అవకాశం ఉంటుంది. అలాగే పలు విషయాలు పాఠకులకు సదరు రచయిత గురించి తెలుస్తాయి. వామపక్ష భావాలు గల రచయితలు మార్క్సిస్టు తాత్విక దృక్పథాన్ని తమ రచనల్లో స్పష్టంగా ప్రకటిస్తారు కూడా. "నేను/ నెత్తురు లావాతో/ రగులుతున్న అగ్ని పర్వతాన్ని/ సంస్కృతీ పరిణామ ప్రకంపనల్ని/ రికార్డు చేస్తున్న సీస్మోగ్రాఫ్‌ని/ సముద్ర జలాల్లో నాటికల్ మైళ్ళ/ సరిహద్దుల్ని చెరిపేసే/ సామ్యవాద కెరటాన్ని" అంటోన్న రచయిత జెట్టీ జైరామ్ ఆ కోవకి చెందిన వ్యక్తే. అయితే రచయితకు విస్తృతమైన వామపక్ష సాహితీ నేపథ్యం ఉంది. రాయలసీమ సాహిత్య క్షేత్రంలో తనవంతు సాహిత్యకృషి చేసిన, చేస్తున్న చరిత్ర ఉంది. ఈ విషయాలన్నీ ఇందులో అక్షరబద్ధం చేయబడ్డాయి. కొన్ని అంశాలగురించి అసంతృప్తిని ప్రకటిస్తూనే మార్క్సిస్టు దృక్పథం పట్ల విశ్వాసం ప్రకటించడం కవి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. 'ఉగాది నుంచి ఉగాదికి' అనే కవితలో 'వర్గహింస/ వక్రమార్గం పట్టింది/ మనిషిలోని సామాజిక కసి/ వర్గకసిగా మారుతోంది/ శాస్త్రీయతతో వర్గకసి నడిస్తే/ మరో ప్రపంచ నిర్మాణానికి/ పునాదిరాయి అవుతుంది/ అశాస్త్రీయతతో నడిస్తే/ అరాచకం అవుతుంది' అంటోన్న కవి శాస్త్రీయంగా నడుస్తున్న ఉద్యమాల దిశగా అడుగులు వేసేందుకు సంసిద్ధతను ప్రకటిస్తున్నాడు. ఇది చాలా ఆశావహదృక్పథం. నిజానికి కొన్ని వామపక్ష రాజకీయ పార్టీలు ఉద్యమాలను శాస్త్రీయంగా ముందుకు తీసుకువెళ్ళడంలో వైఫల్యం చెందడంవల్ల ఆయా ఉద్యమాల్లో కొనసాగినవారు ఉద్యమస్ఫూర్తిని వదిలిపెట్టి బయటికి వచ్చి అరాచకవాదులుగానో, అవకాశవాదులుగానో మారిపోవడం మనం చూస్తున్నాం. అలా కాకుండా 'కర్తవ్యోన్ముఖం'లో "కోకిల కుహూరవాలు పలికించే/ మధురకంఠం కాదు/ విప్లవరణనినాదాన్ని మోయించే/ కంచు ఢంకా' అంటూ కవి నిర్మాణాత్మక వైఖరితో ఉద్యమాలదిశగా తన కలాన్ని నడిపించే సూచనలు ఈ కవితా సంపుటిలో వ్యక్తీకరిస్తున్నాడు. ప్రపంచీకరణ ప్రభావంతో రోజురోజుకీ అత్యధిక శాతం ప్రజలపై దోపిడీ తీవ్రతరం అవడం కళ్ళముందున్న పరిస్థితి. ఈ క్రమంలో ప్రతి ప్రజాస్వామిక, లౌకిక భావాలు గల రచయితా మరింతగా తమ కలాలకు పదును పెట్టాల్సిన తరుణం ఇది. అంతేగాక క్రియాశీలంగా ఉద్యమాలలోకి రావాల్సిన సందర్భం కూడా. కవీ, కార్యకర్తా అయిన జెట్టీ జైరామ్ ఆ దిశగా తన వంతు కర్తవ్యాన్ని నెరవేరుస్తారని ఆశిద్దాం.

ఈ సంపుటిలో రచయిత పలు సామాజిక సమస్యలను ప్రస్తావించడంతోబాటు, తనలో ఉద్యమస్ఫూర్తిని నింపిన వారిని స్మరిస్తూ రాసిన కవితలూ ఉన్నాయి. ప్రధానంగా గేయరూపంలో కవితా నిర్మాణం సాగింది. సాహిత్య సభలలో పలు సందర్భాలలో అశువుగా చెప్పిన కవితలూ ఈ సంపుటిలో చేర్చారు. చివరి పేజీలలో లిప్తాలు కూడా ఉన్నాయి. కొన్ని కవితల్లో తన భావాన్ని చెప్పడానికే ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందే తప్ప కవితా శిల్పం పట్ల జాగ్రత్తలు కనపడవు. అందువల్ల కొన్ని కవితలు వట్టి మాటలతో తేలిపోయినట్లు ఉంటాయి. వీటిలో పాఠకుడికి గాఢమైన అనుభూతిని కలుగజేసే కవిత్వం ఉండదు. రూపం మీద కూడా శ్రద్ధ ఉన్నప్పుడే కవి ఉద్దేశించిన భావం కవితను చదివే పాఠకుడి మీద ప్రభావం చూపించగలుగుతుందనేది అందరికీ తెలిసిన విషయమే అయినా ఏదో రకంగా రాసేద్దాం అనే ధోరణి ప్రస్తుతం కొనసాగుతుంది.

కవి నిజాయితీ, సామాజిక మార్పును కాంక్షించే గుణం, క్రియాశీలత ఈ సంపుటి సారాంశంగా పాఠకుడికి గ్రహింపుకు వస్తుంది. నీలం రంగు బ్యాక్‌డ్రాప్‌లో పగిలిన గుడ్డలోంచి చూస్తున్న కన్ను బొమ్మ కవర్‌పేజీగా ఆకర్షణీయంగా ఉంది. అర్థవంతమైన చక్కటి గ్రాఫిక్ వర్క్ రచయిత సీరియస్‌నెస్‌ను తెలియజేస్తుంది.

(జన నేత్రం కవితా సంపుటి, రచయిత: జెట్టీ జైరామ్, పేజీలు: 68, వెల: రూ.30/-, ప్రతులకు: రచయిత, 1-1-651, ఆర్.కె. నగర్, అనంతపురం)

- వొరప్రసాద్



అప్పు-నిప్పు

పిల్లల కథలు, బొమ్మలతో

వెల: 25/-, పేజీలు: 46

ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

విజ్ఞాన భవన్, 4-1-435, అబిడ్స్,

హైదరాబాద్ - 500 001



నాటకం - అనుశీలన

ప్రొ॥ వెలుమల సిమ్మన్న

వెల: 50/-,

పేజీలు: 42

ప్రతులకు:

విశాలాంధ్ర బుక్‌హౌస్, నవోదయ బుక్ హౌస్, ప్రజాశక్తి బుక్‌హౌస్, నవయుగ బుక్‌హౌస్



రుచి

ఆలూ బాత్

కావలసిన పదార్థాలు

బియ్యప్పిండి	-	రెండు కప్పులు
బంగాళాదుంపముక్కలు	-	రెండు కప్పులు
పచ్చిమిర్చి తరుగు	-	అరకప్పు
కొత్తిమీర తరుగు	-	అరకప్పు
లవంగాలు	-	నాలుగు
యాలకులపొడి	-	అరస్పూన్
అల్లం, వెల్లుల్లి పేస్ట్	-	ఒక స్పూన్
పసుపు	-	చిటికెడు
ఉప్పు	-	తగినంత
నూనె	-	అరకప్పు
నెయ్యి	-	రెండు స్పూన్‌లు

తయారుచేసే పద్ధతి

బియ్యం కడిగి నీరు తీసేసి పక్కన పెట్టుకోవాలి. ఓ మందపాటి గిన్నెలో నెయ్యి, నూనె వేసి బాగా కాగనిచ్చి బియ్యం, కొత్తిమీర, ఉప్పు తప్ప, మిగతావన్నీ వేసి బాగా వేగనిచ్చి, నాలుగు కప్పుల నీళ్ళు పోసి ఉప్పు వేయాలి. ఇవి మరుగుతుండగా బియ్యం వేసి, మూత పెట్టి సిమ్‌లో పెట్టి ఉడికించుకోవాలి. చివరగా కొత్తిమీర వేసి దించుకోవాలి. అంతే ఘుమఘుమలాడే ఆలూ బాత్ రెడీ అవుతుంది. వేడిగా తింటే రుచిగా ఉంటుంది.

- పి. జ్యోతి



చెనా చాట్

కావలసిన పదార్థాలు

కాబూలీ శెనగలు (చెనా)	-	ఒక కప్పు
కోడిగుడ్డు	-	ఒకటి
శెనగపిండి	-	150 గ్రాములు
వెల్లుల్లి రేకులు	-	నాలుగైదు
అల్లం	-	చిన్న ముక్క
కర్వేపాకు	-	రెండు రెబ్బలు
జీలకర్ర	-	టీస్పూన్
పచ్చిమిర్చి	-	నాలుగైదు

కొద్దిగా కొత్తిమీర, గోరంత పసుపు

తగినంత నూనె, ఉప్పు

తయారుచేసే పద్ధతి

శెనగల్ని బాగా నానబెట్టి ఆ నీరు వంపేసి కొద్దిగా ఉప్పుచల్లి కొన్ని నీళ్ళుపోసి సన్నసెగమీద ఉడకనివ్వాలి. ఈలోపు జల్లించి పెట్టుకున్న శెనగపిండిలో రవ్వంత ఉప్పు, గోరంత పసుపు (రంగు కోసం) కలపాలి. పచ్చిమిర్చి, జీలకర్ర, అల్లం, వెల్లుల్లీ, కర్వేపాకు, కొత్తిమీర కలిపి మెత్తగా దంచిన పేస్ట్, కోడిగుడ్డు సొన కూడా శెనగపిండిలో కలపాలి. ఈ మిశ్రమంలో అసలు నీరు పోయకూడదు. కోడిగుడ్డు సొన కలపడంతోనే పిండి మెత్తగా వుంటుంది. ఇప్పుడు బాణలిలో నూనె కాగిన తరువాత ఉడకబెట్టిన శెనగల్ని శెనగపిండిలో ముంచి వేయించాలి. బాణలి సైజునిబట్టి పది పదిహేను శెనగల్ని ఒక వాయిగా తీసుకోవచ్చు.

- రాజా





రావెళ్ల శ్రీనివాసరావు

రామాపురం, మంగాపురం పక్కపక్క గ్రామాలు. రెండు గ్రామాల ప్రజలకూ వ్యవసాయమే జీవనాధారం. మంగాపురం గ్రామపంచాయతీ పరిధిలో వున్న పెద్ద చెరువులోని నీటితోనే రెండు గ్రామాలవారు పంటలు పండిస్తుంటారు. గత రెండేళ్లుగా వానలు లేకపోవడంతో చెరువులోని నీరు పూర్తిగా అడుగంటిపోయింది. నీటికొరతతో పంటలు పండక కరువు పరిస్థితులు ఎదురయ్యాయి.

మంగాపురం సర్పంచి కొండయ్యకు ఒక ఆలోచన వచ్చింది. 'మా గ్రామ పరిధిలో వున్న ఈ చెరువులోని నీటిని రామాపురం వారికి ఎందుకివ్వాలి? ఆ నీటిని అలాగే నిల్వ వుంచితే ఆపద సమయంలో సహాయపడతాయి కదా! చెరువు గట్టు ఎత్తు పెంచితే ఇంకా ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. అప్పుడు కరువు పరిస్థితుల్ని తేలిగ్గా ఎదుర్కోవచ్చు' అనుకున్నాడు కొండయ్య.

గ్రామంలోని యువకులందరి సహకారంతో వర్షాకాలం వచ్చేలోగా చెరువు గట్టు ఎత్తు పెంచాడు. వర్షాకాలం మొదలైంది. ఆ సంవత్సరం ఆశించిన దానికంటే ఎక్కువ వర్షం కురవడంతో చెరువు నిండా నీరు చేరింది. వరి పంట తరువాత అపరాలు కూడా బాగా పండాయి. గిట్టుబాటు ధర లేకపోవటంతో పండించిన పంటనంతా గాదెల్లోనే నిల్వ వుంచారు మంగాపురం గ్రామప్రజలు.

ఎత్తు పెంచిన కారణంగా చెరువులో ఇంకా సగం నీరుంది. కానీ రామాపురం వారికి ఇవ్వడానికి ఇష్టపడలేదు కొండయ్య.

ఈ విషయం ముందే తెలుసుకున్న రామాపురం రైతులు చిన్న చిన్న గుంతలు తవ్వి వాన నీటిని నిల్వ చేసుకుని, వాటితో వరి పంట మాత్రమే పండించుకోగలిగారు.

పర్యావరణంలో కలుగుతున్న విపరీతమైన మార్పుల కారణంగా ఎండాకాలం కూడా ముసురుపట్టి అకాల వర్షాలు మొదలయ్యాయి. వారం రోజులపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి చెరువు నిండిపోయింది.

ఒక అర్ధరాత్రి ఊరంతా నిద్రలో వుండగా మంగాపురం వైపు వున్న చెరువుగట్టు తెగిపోయింది. ఆ నీరు మంగాపురాన్ని ముంచేసింది. ఊరు కొంచెం పల్లంలో వుండటంతో ఇళ్లలోకి నీరు చేరింది.

దాంతో నిల్వ వుంచిన పంటంతా తడిసిపోయింది. మంగాపురం ప్రజలు ఒక రోజంతా బిక్కుబిక్కుమంటూ ఆ నీటిలోనే కాలం గడిపారు. ఇది తెలుసుకున్న రామాపురం సర్పంచి సూరయ్య వెంటనే స్పందించాడు.

గ్రామంలోని యువకులతో మంగాపురం బయలుదేరాడు. అంతా కలసి నీటిలో చిక్కుకున్న వాళ్లందర్నీ రామాపురం తీసుకొచ్చారు. వారికి భోజన వసతులు సమకూర్చారు. వరద తగ్గుముఖం పట్టాక తిరిగి వెళ్లేటప్పుడు తమ ఊళ్లో ఇంటింటికీ తిరిగి సేకరించిన బియ్యం, పప్పులు, ఉప్పులతోపాటు కొంత డబ్బు కూడా కొండయ్యకిచ్చారు. అవి ఊరి జనానికి పంచమన్నారు. రామాపురం ప్రజలు, సర్పంచ్ సూరయ్య చూపిన అభిమానానికి, సేవాతత్పరతకు ఆనందపడ్డారు.

కొండయ్యమాత్రం రామాపురం ప్రజలకు ఏదో ద్రోహం చేసినట్లు భావించాడు. ఈర్ష్యతో చెరువులోని నీరంతా తామే వాడుకుని ఎక్కువ పంట పండించాలనే దుర్బుద్ధితో నీటిని నిల్వవుంచటం వల్ల గట్టు తెగి చివరకు తమకే ముప్పు ఏర్పడిందని తెలుసుకున్నాడు. తమ గ్రామంపట్ల రామాపురం సర్పంచి చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుకున్నాడు.

వెంటనే తెగిపోయిన గట్టును సరిచేయించాడు. ఆ రోజు నుండీ మంగాపురంతో పాటు - రామాపురం వారికి కూడా ఆ చెరువుపై సమాన హక్కులున్నాయని ప్రకటించాడు. చెరువులోని నీటిని రెండు గ్రామాల వారూ సమానంగా పంచుకోవటంతో రామాపురం, మంగాపురం ప్రజలు కష్టపడి పంటలు పండించుకొని సుఖశాంతులతో జీవించసాగారు.